జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి బుధవారం 13 ఆగస్టు 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## 'గణాంకాలతో సిద్ధంగా ఉండండి'

- ఎన్నికల సంఘానికి సుప్రీం సూచన
- బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే.
- బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది.
- అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలి

# ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలి

- ఉచిత ప్రయాణం.. మహిళలకు మర్యాద ఇవ్వాలి సుమా!
- ఆటో డ్రైవర్లకు సాయంపైనా సమగ్ర అధ్యయనం చేయాలి
- అధికారుల సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం 'స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు సామర్థ్యం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని - మిగతా3లో



## చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడు

- "పోలీసుల సహాయంతో మా పోలింగ్ ఏజెంట్లను బయటికి నెట్టేశారు
- ఇతర నియోజకవర్గాల నుంచి వందలాది మంది టీడీపీ గూండాలు వచ్చారు
- వైఎస్సార్‌సీపీ నేత బలరాంరెడ్డి పోలింగ్ ఏజెంట్‌గా ఉన్నప్పటికీ ఆయన్ని వెళ్లనివ్వలేదు
- వైఎస్సార్‌సీపీకి ఓటు వేసే వారిని గుర్తించి బయటికి పంపించేస్తున్నారు
- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి



## అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగింపు


- వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నాం
- భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించింది
- దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు




- ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ
- దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని,
- కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉంది
- ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నాం

# నామినేటెడ్ పదవుల జాతర



- 31 నామినేటెడ్ పోస్టుల భర్తీ
- తీవ్ర కసరత్తు అనంతరం జాబితా విడుదల
- బీజేపీ, జనసేన పార్టీలకూ అవకాశం

**అమరావతి**

రాష్ట్రంలో మరికొన్ని నామినేటెడ్ పోస్టులను మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. తాజాగా 31 పదవుల భర్తీకి సంబంధించిన జాబితా విడుదలైంది. తాజాగా భర్తీ చేసిన నామినేటెడ్ పోస్టుల వివరాలిలా.. రాష్ట్ర షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఆకేపోగు ప్రభాకర్ (కొడుమూరు-ఎస్సీ) (తెదేపా), సామాజిక సంక్షేమ బోర్డు- బాల కోటయ్య (నందిగామ-ఎస్సీ)- (బహుజన జేఏసీ), కమ్మ కార్పొరేషన్- బ్రహ్మం చౌదరి, గురజాల (తెదేపా), బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్- బుచ్చి రాంప్రసాద్, గుంటూరు వెస్ట్ (తెదేపా), మొదలియార్ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ - సి.ఎస్. త్యాగరాజన్- చిత్తూరు (తెదేపా), బొందిలి - మిగతా3లో



## ఏపీ సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం

- ఆగష్టు 15 నుండి అమలుకు చర్యలు
- విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి మరీ ముఖ్యంగా మానవాళికి కలుగుతున్న నష్టం వర్ణనాతీతం
- ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు
- అన్ని శాఖల కార్యదర్శులతో సీఎస్ విజయానంద్ సమీక్ష

# ఏపీలో సెమీ కండక్టర్ల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు

- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం
- ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం
- మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు
- పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లఖ్‌నవూ మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం
- 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకం



**ఢిల్లీ**

దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లఖ్‌నవూ మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో - మిగతా3లో




## సీబీఐకి వామనరావు హత్య కేసు

- లాయర్ గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐ కి బదిలీ చేస్తూ ఆదేశాలు
- తన కొడుకు, కోడళ్ళ హత్య కేసును సిబిఐకి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు గట్టు కిషన్ రావు.
- లాయర్ దంపతుల హత్య కేసును తిరిగి విచారణ జరపాలి
- పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశం




## దేశంలో 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై

- "దేశంలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సంస్థలు 4జీ/5జీ సేవలను అందిస్తున్నాయి
- ప్రయాణికులు ఈ నెట్‌వర్క్‌లను డేటా కనెక్టివిటీ కోసం ఉపయోగించుకుంటున్నారు
- దీనికి అదనంగా, ప్రయాణికుల సౌకర్యార్థం 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని కూడా కల్పించాం"

## ఓవైపు యుద్ధ హెచ్చరికలు.. మరోవైపు నీటి కోసం అభ్యర్థనలు



- యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం లేదు
- పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌కు నిలిపివేసిన సింధూ జలాల సరఫరాను తిరిగి పునరుద్ధరించాలి
- ఈ ఒప్పందాన్ని నమ్మకంగా, న్యాయబద్ధంగా కొనసాగించాలని కోరుతున్నట్లు వెల్లడి

# ‘గణాంకాలతో సిద్ధంగా ఉండండి’

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చుని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి ‘సుప్రీం’ ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారుబీ గతంలో నమోదైన మరణాల సంఖ్యబీ ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం



చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

# సీబీఐకి వామనరావు హత్య కేసు

**న్యూఢిల్లీ :** గట్టు వామన రావు దంపతుల కేసు విచారణ జరిపిన సుప్రీంకోర్టులో కీలక తీర్పు వెలువరించింది. లాయర్ గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐ కి బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు. తన కొడుకు, కోడళ్ళ హత్య కేసును సిబిఐకి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు గట్టు కిషన్ రావు. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎస్ కే సింగ్ ల ధర్మాసనం కేసు విచారణ జరిపింది. గట్టు కిషన్ రావు తరఫున సీనియర్ అడ్వకేట్ మేనక గురుస్వామి, చంద్రకాంత్ లు వాదనలు వినిపించారు. లాయర్ దంపతుల హత్య కేసును తిరిగి విచారణ జరపాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. అదే సమయంలో పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించింది. ఫిబ్రవరి 17 ,2021లో వామన్ రావు దంపతులు నడిరోడ్డు పై హత్యకు గురయ్యారు. పెద్దపల్లి జిల్లాలో కారులో వెళ్తుండగా కొందరు దుండగులు గట్టు వామన్ రావు దంపతులను అడ్డగించి అంతా చూస్తుండగానే నడిరోడ్డుపై దారుణంగా హత్య చేశారు. ఈ కేసును సిబిఐ కి అప్పగించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. పెద్దపల్లి జిల్లా కలవచర్ల వద్ద హైకోర్టు న్యాయవాదులు వామనరావు, నాగమణిలను దుండగులు నాలుగేళ్ల కిందట దారుణహత్య కావడంతో ఆ సమయంలో దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ హత్యకు సంబంధించి పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లాయర్ గట్టు వామనరావు దంపతులు తమ హత్యకు కొన్ని రోజుల ముందే తమకు ప్రాణహాని ఉందని హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ ద్వారా తెలియజేశారు. అప్పటినుంచి వారిపై బెదిరింపులు, ఒత్తిడి కొనసాగింది. శీలం రంగయ్య లాకప్ డెత్ కేసులో లాయర్ వామనరావు, నాగమణి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఆ కేసును వాపస్ తీసుకోవాలని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వారిని




బెదిరించారు.అంతేగాక, రామగుండం సీపీ సత్యనారాయణతో లాయర్ వామనరావు దంపతులకు వాగ్వాదం జరిగినట్లు సమాచారం. అదే సమయంలో అప్పటి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుపై వామనరావు పలు కేసులు వాదిస్తూ ఉండటం ఏకంగా దంపతుల హత్యకు ప్రధాన కారణమై ఉండొచ్చన్న ఆరోపణలు ఉన్నాయి. ఆపై వామనరావు మరణించేముందు చివరిక్షణంలో ఇచ్చిన వాంగ్మూలంలో, తనపై కుంట శ్రీను దాడి చేశాడని వెల్లడించారు. కుంట శ్రీను ఆ సమయంలో మంథని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ కేసులో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారని రామగుండం సీపీ తెలిపారు. కానీ ఆ కేసులో నిందితులను సకాలంలో అరెస్ట్ త్వరితగతిన విచారణ జరపలేదని విమర్శలు వచ్చాయి.లాయర్ వామనరావు దంపతుల హత్యపై హైకోర్టు న్యాయవాదులు ఆ సమయంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సుపారీ హత్యేనని ఆరోపించారు, హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని సైతం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ప్రాణహాని ఉందని తెలిపిన వ్యక్తిని ప్రభుత్వం ఎందుకు భద్రత కల్గించలేదని ప్రశ్నించింది

## వీధికుక్కలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

# సీజేఐకి బాలీవుడ్ నటుడి రిక్వెస్ట్

**ఢిల్లీ** ఎన్‌సీఆర్ పరిధిలోని వీధికుక్కలను హెల్టర్ హోమ్స్‌కు పంపాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. పలువురు బాలీవుడ్ ప్రముఖులు నిర్ణయంపై బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. వీధికుక్కల అంశంపై ఆదేశాలను సవరించాలని కోరుతూ బాలీవుడ్ హీరో జాన్ అబ్రహం మంగళవారం సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌కి లేఖ రాశారు. అదే సమయంలో వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ సైతం కోర్టు నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెటా డైరెక్టర్‌గా ఉన్న జాన్ అబ్రహం కుక్కలన్నీ వీధికుక్కలు కావని.. సమాజంలో భాగమని, వాటిని చాలామంద్రి ప్రేమిస్తారన్నారు. వాటిని చాలామంది, ముఖ్యంగా ఢిల్లీ వాసులు ప్రేమించే కమ్యూనిటీ కుక్కలుగా అంగీకరిస్తారని ఆశిస్తున్నట్లు లేఖలో జాన్ పేర్కొన్నారు. కోర్టు తాజా ఉత్తర్వులు.. జంతు జనన నియంత్రణ నియమాలు-2023, ఈ అంశంపై సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన నిర్ణయాలకు విరుద్ధంగా పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో వీధికుక్కలను తొలగించడం వల్ల సమస్య పరిష్కారం కాదని.. ఈ నిర్ణయాన్ని సమీక్షించి, సవరించాలని కోరారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్, నటుడు వరుణ్ ధావన్ సుప్రీం ఉత్తర్వులు అన్యాయంగా పేర్కొంటూ సోషల్ మీడియా వేదికగా అసంతృప్తిని వ్యక్తం చేశారు. జాన్వీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీని షేర్ చేసింది. వీధికుక్కలు సమాజంలో భాగంగా పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం టీ స్టాల్ బయట బిస్కెట్ల కోసం వేచి ఉండే, రాత్రంతా దుకాణాలకు కాపలాగా ఉండే.. పిల్లలు పాఠశాల నుంచి వచ్చే సమయంలో తోకలు ఊపుతూ స్వాగతించే ఈ కుక్కలేనని పేర్కొన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం జైలు శిక్ష కాదని.. వీధికుక్కలను షెల్టర్‌లలో



ఉంచడం ఆచరణాత్మక పరిష్కారం కాదని.. నైతికమైంది కాదని పేర్కొన్నారు. బదులుగా పెద్ద ఎత్తున స్టెరిలైజేషన్, టీకాలు వేయడం, క్యూనిటీ ఫీడింగ్ జోన్‌లు, అడాప్టింగ్ క్యాంపెన్ వంటి చర్యలు తీసుకోవాలని కోరింది. వరుణ్ ధావన్ ఇన్‌స్టా సోర్టీలో సుప్రీం నిర్ణయాన్ని వ్యతిరేకించాడు. వరుణ్ చాలా సంవత్సరాలు పలు జంతువులను పెంచుకుంటున్నాడు. గతంలోనూ జంతువుల హక్కుల కోసం గళం విప్పాడు. రవీనా టాండన్ సుప్రీం నిర్ణయంపై స్పందించింది. స్థానిక సంస్థలు టీకాలు వేయడం, స్టెరిలైజేషన్ క్యాంపెన్ సరిగ్గా చేసి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై కుక్కల దాడుల ఘటనపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం వీధికుక్కలను షెల్టర్ హోమ్స్‌కు తరలించాలని.. తరలింపును అడ్డుకునే సంస్థలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ కుక్కలకు స్టెరిలైజేషన్, టీకాలు వేయాలని కూడా కోర్టు ఆదేశించింది. కుక్క కాట్లు, రేబిస్ మరణాలు పెరిగిన నేపథ్యంలో సుప్రీంకోర్టు కేసును సుమోటోగా తీసుకొని విచారించిన కోర్టు.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ పిల్లలు, శిశువుల భద్రత అత్యంత కీలకమైందని.. కొందరు తమను తాము జంతు ప్రేమికులుగా పిలుచుకున్నంత మాత్రాన వారి భద్రతను ప్రమాదంలో పడేయలేమన్నారు. ఈ వ్యాఖ్యలపై పలువురు జంతు ప్రేమికులు, సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగింపు

న్యూఢిల్లీ : అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై కొత్తగా సుంకాలు విధించినప్పటికీ, ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించిందని మంత్రి తెలిపారు. దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా, మరికొన్ని భారతీయ వస్తువులపై ఈ నెల, అంటే ఆగస్టు 27 నుంచి అదనంగా మరో 25 శాతం సుంకాన్ని విధించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాల ఉత్పత్తులపై ఇప్పటివరకు ఎలాంటి అదనపు సుంకాలు విధించలేదని ఆయన స్పష్టం చేశారు.అమెరికా విధించిన సుంకాల వల్ల భారత ఎగుమతులపై, ముఖ్యంగా టెక్స్‌టైల్స్ రంగంపై పడే ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని జితిన్ ప్రసాద తెలిపారు. ఉత్పత్తి నాణ్యత, డిమాండ్, ఒప్పందాలు వంటి అనేక అంశాలు ఈ ప్రభావాన్ని నిర్ధారిస్తాయని అన్నారు. ఈ విషయంపై ఎగుమతిదారులు, పారిశ్రామిక వర్గాలతో సహా అన్ని భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని ఆయన చెప్పారు. రైతులు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా సుంకాల నిర్ణయాలను భారత ప్రభుత్వం “అన్యాయమైనవి, అహేతుకమైనవి, సమర్థనీయం కానివి” అని అభివర్ణించింది. “భారతదేశంలోని 140 కోట్ల ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ అంశాల ఆధారంగానే మా దిగుమతులు ఉంటాయి. ఈ విషయంలో మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. అనేక ఇతర దేశాలు కూడా తమ జాతీయ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటుంటే... కేవలం భారత్‌పైనే అమెరికా అదనపు సుంకాలు విధించడం అత్యంత దురదృష్టకరం” అని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు 2025 మార్చిలో ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు విడతల చర్చలు జరగ్గా, చివరిసారిగా జూలై 14 నుంచి 18 వరకు వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు.

## దేశంలో 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై

**న్యూఢిల్లీ :** రైల్వే ప్రయాణికు లకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. కేంద్ర ప్రభుత్వ ‘డిజిటల్ ఇండియా’ కార్యక్ర మాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో దేశవ్యాప్తం గా 6,115 రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సేవలను అందుబా టులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నెల 8న రాజ్యసభలో అధికారికంగా వెల్లడించారు. రాజ్యసభ ఎంపీ స్వాతి మాలివాల్ అడిగిన ప్రశ్నకు మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వకంగా సమాధానమి చ్చారు. “దేశంలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సంస్థలు 4జీ/5జీ సేవలను అందిస్తున్నాయి. ప్రయాణికులు ఈ నెట్‌వర్క్‌లను డేటా కనెక్టివిటీ కోసం ఉపయోగించుకుంటున్నారు. దీనికి అదనంగా, ప్రయాణికుల సౌకర్యార్థం 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని కూడా కల్పించాం” అని ఆయన తన ప్రకటనలో స్పష్టం చేశారు. రైల్‌టెల్ సంస్థ ఆధ్వర్యంలో ‘రైల్‌వైర్’ పేరుతో ఈ ఉచిత వైఫై సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైఫై సేవలు అందుబాటులో ఉన్న ప్రధాన స్టేషన్ల జాబితాలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లు కూడా ఉన్నాయి. వీటితో పాటు న్యూఢిల్లీ, ముంబై సెంట్రల్, చెన్నై సెంట్రల్, హౌరా, బెంగళూరు (యశ్వంత్‌పుర్), అహ్మదాబాద్, భోపాల్, పుణె, భువనేశ్వర్, అమృత్‌సర్, ఎర్నాకుళం, ప్రయాగ్‌రాజ్ వంటి అనేక నగరాల్లోని స్టేషన్లలో కూడా ఈ సౌకర్యం కల్పించారు.ప్రయాణికులు తమ స్మార్ట్‌ఫోన్లలో వైఫై ఆప్షన్ ద్వారా ‘రైల్‌వైర్’ నెట్‌వర్క్‌ను ఎంచుకుని, తమ మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి. అనంతరం ఫోన్‌కు వచ్చే ఓటీపీ (ాఖ)ని ఎంటర్ చేయడం ద్వారా ఉచిత ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవచ్చు. ఈ సేవలతో ప్రయాణికులు స్టేషన్ ప్రాంగణంలో ఉన్నప్పుడు ఆన్‌లైన్ పనులు చేసుకోవడానికి, వీడియోలు చూడటానికి వీలు కలుగుతుంది.

## ఓవైపు యుద్ధ హెచ్చరికలు.. మరోవైపు నీటి కోసం అభ్యర్థనలు



**ఇస్లామాబాద్:** భారత్‌పై పాక్ ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో పాకిస్థాన్‌కు సింధూ జలాలను ఆపేస్తూ.. భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై ఓ వైపు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మాజీ మంత్రి బిలావల్ భుట్టో బెదిరింపులకు పాల్పడుతుండగా.. మరోవైపు తమకు నీటిని విడుదల చేయాలని ఆ దేశ విదేశాంగ శాఖ భారత్‌ను వేడుకుంటోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌కు నిలిపివేసిన సింధూ జలాల సరఫరాను తిరిగి పునరుద్ధరించాలని ఆ దేశ విదేశాంగ శాఖ తాజాగా న్యూదిల్లీని కోరింది. ఈ ఒప్పందాన్ని నమ్మకంగా, న్యాయబద్ధంగా కొనసాగించాలని కోరుతున్నట్లు తెలిపింది. మరోవైపు పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్ భారత్‌పై అణు హెచ్చరికలు చేస్తూ.. నోరు పారేసుకుంటున్నారు. ‘భారత్ అనేది హైవేపై వస్తున్న ఒక మెర్సిడెస్ కారులాంటిది. కానీ.. పాకిస్థాన్ మాత్రం కంకరతో నిండిన ఓ డంప్ లారీలాంటిది. ఒకవేళ కారు వచ్చి లారీని ఢీకొంటే ఎవరికి నష్టం?” అని మునీర్ తన ప్రసంగంలో పేర్కొన్నట్లు జాతీయ మీడియాలో సోమవారం కథనాలు వచ్చాయి. ఆ దేశ విదేశాంగశాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో సైతం భారత్‌పై పిరికిపంద ప్రేలాపనలు చేశారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగితే.. యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం లేదని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. ఈ నేపథ్యంలో నీటిని విడుదల చేయాలని భారత్‌ను, పాక్ విదేశాంగ శాఖ అభ్యర్థించడం గమనార్హం. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూదిల్లీ నిలిపివేయడంతో దాయాది దేశానికి నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. జలాశయాల్లో నీటిమట్టం దారుణంగా పడిపోయింది. ఇక వాటినుంచి నీటిని తీసుకోలేని స్థితి ఎదురవుతోంది. గతేడాదితో పోలిస్తే సింధు బేసిన్‌లో నీటి ప్రవాహం 15 శాతం తగ్గింది. వేసవిలో పంటలు ఎండి కష్టాల్లో పడిన రైతులకు ఖరీఫ్‌లో మరిన్ని కష్టాలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. భారత్ నిర్ణయంతో 21 శాతం నీటి కొరత ఏర్పడుతుందని పాక్ అంచనా వేసింది. అయితే ఉగ్రవాదంపై పాక్ తీరు మారే వరకూ ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసింది.

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు

కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు. దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు.

# 30 ఏళ్ల తర్వాత పులివెందుల ఉపఎన్నిక

**విజయవాడ:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అరాచకం రాజ్యమేలుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు, ఓటర్లు బూత్‌ల వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నారు. టీడీపీ, పోలీసులు కలిసి వ్యూహాత్మకంగా పద్ధతి ప్రకారం కుట్ర చేశారని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అరాచకాలపై ఎస్‌ఈసీకి వైఎస్సార్‌సీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. “పోలీసుల సహాయంతో మా పోలింగ్ ఏజెంట్లను బయటికి నెట్టేశారు. ఇతర నియోజకవర్గాల నుంచి వందలాది మంది టీడీపీ గూండాలు వచ్చారు. వైఎస్సార్‌సీపీ నేత బలరాంరెడ్డి పోలింగ్ ఏజెంట్‌గా ఉన్నప్పటికీ ఆయన్ని వెళ్లనివ్వలేదు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేసే వారిని గుర్తించి బయటికి పంపించేస్తున్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు. ఆయన ఇంటిని ధ్వంసం చేశారు. సాయంత్రం వరకూ అవినాష్ రెడ్డిని తిప్పాలనుకున్నారు. ప్రజలు తిరగబడటంతో ఎర్రగుంట్లలో వదిలిపెట్టారు ..ఎస్వీ సతీష్ రెడ్డిని ఇంటి నుంచి బయటికి రాకుండా అరెస్ట్ చేశారు. వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థిని కూడా బయటికి రానివ్వలేదు. టీడీపీ అభ్యర్థి మాత్రం అన్ని చోట్లా తిరగనిస్తున్నారు. నల్లకుంట్ల పాడులో పోలీసుల కాళ్లు పట్టుకుని మరీ ఓటర్లు వేడుకున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజే కుట్ర మొదలైంది. పులివెందుల, ఒంటిమిట్టలో కుట్రలతో గెలవాలని ముందే ప్లాన్ చేశారు. కుట్రలతో గెలిచి వైఎస్ జగన్ పనైపోయిందని ప్రచారం చేయాలని చూస్తున్నారు టీడీపీ ఓటర్లు మాత్రమే ఓటేసేలా ప్లాన్ చేసుకున్నారు. ఇది చాలా ప్రమాదకరం. నంద్యాలలో



కూడా చంద్రబాబు ఇలానే చేశారు. చంద్రబాబు చర్యలతో వందేళ్లు వెనక్కిపోయాం. చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడు. ఇంత దుర్మార్గంగా ఎన్నడూ ఎన్నికలు జరగలేదు. కనంపల్లిలో వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌ను తుపాకీతో బెదిరించారు. జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ టీడీపీ నేత నాగేశ్వరరెడ్డి పులివెందులలో ఓట్లు వేశారు. ఎన్నికల కమిషన్ తీరు చెవిటోడి ముందు శంఖం ఊదినట్లు ఉంది. ఎన్నికల కమిషన్, టీడీపీ, పోలీసులు ఒక్కటైపోతే ఎన్నికలు ఏం జరుగుతాయి? బ్యాలట్ ఓటింగ్‌లోనే ఇంత అరాచకం చేస్తే.. ఇక ఈవీఎంలు అయితే మరింత దారుణంగా వ్యవహ రించేవారు. పులివెందులలో గెలిచానని చెప్పుకోవడానికి చం ద్రబాబు ఇలా చేస్తున్నాడు. పులివెందుల వైఎస్సార్‌సీపీ జడ్పీ టిసి అభ్యర్థి గన్‌మెన్‌ను రాత్రికి రాత్రి మార్చేశారు. రాబోయే కాలంలో ప్రతిఫలం చంద్రబాబు అనుభవించక తప్పదు. చంద్రబాబు నీచమైన వ్యక్తి అని ఈ ఎన్నికల ద్వారా తేలిపోయింది.

### ఇంతకంటే దుర్మార్గం ఏముంది?: వెలంపల్లి శ్రీనివాస్

పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో దారుణంగా వ్యవహరించారు. తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు పోలీసుల కాళ్లు పట్టుకునేలా చేశారు. ఇంతకంటే దుర్మార్గం ఏముంది?. చంద్రబాబుకి శునకానంద తప్ప ఏమీ ఒరగదు. ఎప్పుడు ఎన్నిక వచ్చినా కూటమి పార్టీలకు డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయం. ఏం సాధించావని ఎన్నికల్లో ఇలా వ్యవహరిస్తున్నారు.


### దొంగ ఓట్లు వేయడానికి టీడీపీ నేతలు క్యూ కట్టారు: మల్లాది విష్ణు

ఎన్నికల కమిషన్ నియమనిబంధనల ప్రకారం నడుచుకోవడం లేదు. పులివెందుల, ఒంటిమిట్టలో రెవిన్యూ, పోలీసులను ఇష్టానుసారంగా వాడుకున్నారు. ఓటర్లను గ్రామ పొలిమేర్లలోనే అడ్డుకుంటున్నారు. రాష్ట్ర మంత్రులకు పులివెందుల, ఒంటిమిట్టలో ఏం పని?. దొంగ ఓట్లు వేయడానికి టీడీపీ నేతలు క్యూ కట్టారు. ఇది అసలు ఎన్నికే కాదు. ఈ ఎన్నికను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఓటమి భయంతో కుట్రపూరితంగా చంద్రబాబు వ్యవహరించారు. ఎలాగైనా పులివెందులలో గెలవాలని చంద్రబాబు తాపత్రయపడుతున్నారు. ఈ ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా జరగలేదు

# నామినేటెడ్ పదవుల జాతర

-మొదటిపేజీ తరువాయి


సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్- డి.విక్రమ్ సింగ్, కర్నూలు (తెదేపా), హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్- దాసరి శ్రీనివాసులు, తిరుపతి (భాజపా), వడ్డే అభివృద్ధి కార్పొరేషన్- గుంటసల వెంకట లక్ష్మి, దెందులూరు (జనసేన),
ఆరెకటిక / కటిక / ఆరే- సూర్యవంశీ సంక్షేమ, అభివృద్ధి సంఘం- హరికృష్ణారావు హనుమంతకరి, తాడిపత్రి (తెదేపా), విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ - కమ్మరి పార్వతి- పాణ్యం(తెదేపా), కుంచిటి వక్కలిగ, వక్కలిగర, కుంచిటిగ సంక్షేమ- అభివృద్ధి సంఘం- లక్ష్మీనారాయణ, మడకశిర (ఎస్సీ) (తెదేపా). నగరాలు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ - మరుపిల్ల తిరుమలేశ్వరరావు, విజయవాడ వెస్ట్ (తెదేపా), పాల-ఏకరి, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయనివారు, పాలెగారు, తోలగారి, కవలి సంక్షేమ, అభివృద్ధి సంఘం-నాగేశ్వర నాయుడు కందూరి, రాయచోటి (తెదేపా), నూర్‌బాషా/ దూదేకుల కార్పొరేషన్- నాగుల్ మీరా కాసునూరి, విజయవాడ వెస్ట్ (తెదేపా), కురాకుల, పొందర సంక్షేమ, అభివృద్ధి సంఘం-నరసింహులు దామోదర, నరసన్నపేట (తెదేపా), వికలాంగులు, వృద్ధ పౌరుల సహాయ కార్పొరేషన్- నారాయణ స్వామి, రాప్తాడు (తెదేపా), కనీస



వేతన సలహా బోర్డు- పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, కోవూరు (తెదేపా), మాంసం అభివృద్ధి కార్పొరేషన్- ప్రకాశ్ నాయుడు, -తెదేపా, తెలుగు, సంస్కృత అకాడమీ- ఆర్.డి.విల్సన్- నెల్లూరు సిటీ (భాజపా), సగర /ఉప్పర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్- ఆర్.వెంకట రమణప్ప, పెనుకొండ (తెదేపా), నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్- రామనారాయణ రావు ఎరుబోతు, విజయవాడ సెంట్రల్ (తెదేపా), కళింగ కోమటి/ కళింగ వైశ్య సంక్షేమ, అభివృద్ధి సంఘం- రమేష్ మొదలవలస, ఆమదాలవలస (తెదేపా), సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ-రవి మందలపు, రాజమహేంద్ర వరం సిటీ (తెదేపా), వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్- రెడ్డి అనంత కుమారి, కొత్తపేట (తెదేపా). బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్- శ్రీధర్ బొమ్మన, సూళ్లూరుపేట (ఎస్సీ) (తెదేపా), ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- షేక్ రియాజ్, ఒంగోలు(జనసేన), జానపద కళలు%ఉ%సృజనాత్మకత అకాడమీ- వంపూరు గంగులయ్య, పాడేరు-ఎస్టీ (జనసేన), వీరశైవ లింగాయత, లింగబలిజ సంక్షేమ అభివృద్ధి సంఘం-స్వప్న, అనంతపురం అర్బన్ (తెదేపా). కృష్ణబలిజ /పూసల సహకార ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్- త్రిమూర్తులు గంటా, భీమవరం (తెదేపా), జంగం సంక్షేమ, అభివృద్ధి సంఘం- వి.చంద్రశేఖర్, పీలేరు(తెదేపా), దాసరి సంక్షేమ, అభివృద్ధి సంఘం- వెంకట రత్నాజీ పొట్నూరు- శృంగవరపుకోట (తెదేపా).

# 225 చుట్టూ రాజకీయం

**విజయవాడ :** రాష్ట్రంలో రాజకీయాలు కీలక మలుపులు తిరుగుతున్నాయి. కూటమి దూకుడు మీద ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం దిశగా ప్రణాళికలు వేస్తోంది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ముఖ్యంగా వైసీపీ హయాంలో భారీ ఎత్తున అవినీతి, కుంభకోణాలు జరిగాయని కూటమి ప్రభుత్వం చెబుతోంది. ఇంకోవైపు అవన్నీ రాజకీయ కక్షపూరిత కేసులని వైసీపీ చెప్పుకొస్తోంది. అయితే లోలోపల మాత్రం ఎవరికీ వారే పట్టుబిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. 2029 ఎన్నికలను టార్గెట్ చేసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వకూడదని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ బలంగా నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని చెబుతూ ప్రజల్లోకి వెళ్లేందుకు జగన్ నిర్ణయించుకున్నారు. దీంతో ఏపీలో రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది. ఎత్తుకు పైఎత్తులు కొనసాగుతున్నాయి.అయితే వచ్చే ఎన్నికల నాటికి ఏపీవ్యాప్తంగా నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందని అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. నియోజకవర్గాల పెంపు విషయాన్ని ప్రస్తావించారు. ఏపీలో మరో 50 అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయని అంచనా వేశారు. తద్వారా అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 225 కు చేరుకొనుంది. అయితే నియోజకవర్గాల పెంపును దృష్టిలో పెట్టుకొని ప్రధాన రాజకీయ పార్టీలు సరికొత్త వ్యూహంతో ముందుకు వెళుతున్నాయి. ఈ విషయంలో ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి. అయితే నియోజకవర్గాల విభజనతో పాటు పెంపునకు సంబంధించి అధికార కూటమి మాట చెల్లుబాటు అయ్యే అవకాశం ఉంది. వారికి అనుకూలంగా నియోజకవర్గాల పునర్విభజన ఉండే అవకాశం ఉంటుంది. చివరిసారిగా 2009లో నియోజకవర్గాల పునర్విభజన సమయంలో అప్పటి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా జరిగింది. ఇప్పుడు కూడా టిడిపి కూటమికి లాభం చేకూరే అవకాశం ఉంది.ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ బలమైన స్థితిలో ఉంది. 135 అసెంబ్లీ సీట్లలో ఆ పార్టీ విజయం సాధించింది. అయితే ఇంకా భవిష్యత్తు వ్యూహరచన లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను భారీగా ఆకర్షించగలిగింది. కేవలం నియోజకవర్గాల పునర్విభజన దృష్టిలో పెట్టుకొని వైసీపీలో ఉన్న బలమైన నేతలను టిడిపిలోకి రప్పించింది. అనివార్య



కారణాలతో సిట్టింగ్ ఎమ్మె ల్యేలను మారిస్తే ప్రత్యామ్నాయంగా కొంతమంది నేతలను సిద్ధం చేసుకుంది. నియోజకవర్గాల పెంపుతో లభించే స్థానాలకు ముందస్తుగానే నేతలను సంసిద్ధులను చేసింది తెలుగుదేశం పార్టీ. ఒకటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడం.. రెండు భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వైసీపీ నేతలను ఆకర్షించడం.. ఇలా ద్విముఖ వ్యూహంలో తెలుగు దేశం పార్టీ ఉంది.జనసేనకు సంబంధించి నియోజకవర్గాల పెంపు పై కూడా దృష్టి పెట్టింది. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. మొన్నటి ఎన్నికల్లో సూపర్ విక్టరీ కొట్టింది జనసేన. 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి శతశాతం విజయం సాధించింది. వచ్చే ఎన్నికల నాటికి మరిన్ని సీట్లు పొందాలని చూస్తోంది. నియోజకవర్గాల పెంపులో భాగంగా.. పెరిగిన సీట్లలో మెజారిటీ స్థానాలను దక్కించుకోవాలన్న ఆలోచనలో ఉంది. ముఖ్యంగా రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో పార్టీని విస్తరించాలని చూస్తోంది. అందుకే బలమైన నేతలను ముందుగా పార్టీలోకి రప్పించింది. నియోజకవర్గాల పెంపు పై ఒక అంచనాకు వస్తే మరింత మంది నేతలను పార్టీలోకి రప్పించేందుకు వ్యూహరచన చేస్తోంది. ముఖ్యంగా ఈసారి జనసేన రాయలసీమ జిల్లాలపై దృష్టి పెట్టే ఛాన్స్ కనిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి భిన్నంగా ఆలోచన చేస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతో ప్రజలు తమ వైపు చూస్తారని అంచనా వేస్తున్నారు. ఒకేసారి 50 నియోజకవర్గాల పెంపుతో తమకు కలిసి వస్తుందని ధీమాతో ఉన్నారు. పొత్తులో భాగంగా చాలామంది నేతలకు సీట్లు దక్కవని.. అటువంటి వారంతా వైసిపి వైపు చూడడం ఖాయమని భావిస్తున్నారు. ఇలా నియోజకవర్గాల పెంపు పై అన్ని పార్టీలు ఆశలు పెట్టుకున్నాయి. అయితే అసలు నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందా? నియోజకవర్గాల పెంపు ఉంటుందా? అన్నదానిపై స్పష్టత లేదు.

## ఏపీలో సెమీ కండక్టర్ల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు..

-మొదటిపేజీ తరువాయి

సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ఈ నాలుగు కొత్త ప్రాజెక్టులతో వీటి సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగానూ అనేక ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి. సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది.

**మంత్రి నారా లోకేశ్ హర్షం.. మోదీకి థాంక్స్!**

ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందన్నారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ ‘ఎక్స్’లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ (%ూూఘా%) దక్షిణ కొరియాకు చెందిన %ూూాూజు% కో. లిమిటెడ్‌తో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థ్యంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్ ఫోన్లు, సెట్ టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని.. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని లోకేశ్ పేర్కొన్నారు.

## ఏపీ సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం

**అమరావతి :** వచ్చే ఏడాది జూన్ 5 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంలో భాగంగా ఈనెల 15వ తేదీన నుండి ఎపి సచివాలయంలో ‘ సే నో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‘ నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి మరీ ముఖ్యంగా మానవాళికి కలుగుతున్న నష్టం వర్ణణాతీతం.ఈనేపధ్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన రాష్ట్ర సచివాలయం నుండే ముందుగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ద్వారా రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేందుకు శ్రీకారం చుట్టనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ శాఖల కార్యదర్శులతో సమావేశమై చర్చిస్తున్నారు.ఆగష్టు 15 నుండి ఎపి సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కార్యదర్శులతో సమీక్షిస్తున్నారు.ముఖ్యంగా పర్యావరణానికి హాని కలిగిస్తున్న ఒకసారి వాడి పడేసే వివిధ క్యారీ బ్యాగులు,ప్లాస్టిక్ మంచినీటి సీసాలు,గ్లాసులు, ప్లేట్లు,కప్పులు, స్పూన్లు, ఫోర్కులు,ఫినాయిల్ సీసాలు, డబ్బాలు తదితర వస్తువులను పూర్తిగా నిషేధించే ఇందుకు తీసుకోవాల్సిన అంశాలపై సిఎస్ విజయానంద్ చర్చిస్తున్నారు. ఈసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్,ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, పిసిబి చైర్మన్ కష్ణయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పి సిసోడియా,కష్ణబాబు,సిసిఎల్ఏ జయలక్ష్మి,జిఏడి ముఖ్య కార్యదర్శి ఎంకె మీనా, సిఆర్డిఏ కమీషనర్ కె.కన్నబాబు,ముఖ్య కార్యదర్శి సునీత,కార్యదర్శులు తదితరులు వర్చువల్ గా పాల్గొన్నారు.

## ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలి

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశించారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. ‘ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్దంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండాలి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండింట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే తదితరులు పాల్గొన్నారు.

## కానుకలతో పవన్ కళ్యాణ్

**పిఠాపురం :** రాజకీయాల్లో ట్రెండ్ మారింది. ఇన్నాళ్ల మాదిరిగా ఏడాదికి ఒకసారి నియోజకవర్గానికి వెళ్తామంటే ఓటర్లు నుంచి నిరసనలు తప్పదు. ఫలితంగా అధికార ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవు. దీన్ని గమనించిన ప్రధాన పార్టీలు బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ పార్టీల నేతలు రూటు మార్చారు. నిత్యం ప్రజలతో ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉండాలని పదే పదే అగ్రనేతలు చెబుతున్నారు. ఈ ట్రెండ్‌ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బాగానే ఫాలో అవుతున్నారు. ఒకవేళ బిజీ వల్ల నియోజకవర్గానికి వెళ్లకపోయినా నిత్యం అక్కడి ప్రజలతో టచ్‌లో ఉంటున్నారు. సమయం, సందర్భం బట్టి రకరకాల కానుకలను ప్రజలకు అందజేస్తున్నారు. శనివారం రాఖీ పండగ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో 1500 మంది వితంతు మహిళలకు చీరలు పంపారు. వాటిని నియోజకవర్గంలో నేతలు మహిళలకు అందజేశారు. వాటిని అందుకున్న మహిళలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. రక్షాబంధన్ రోజు ఊహించని కానుక డిప్యూటీ సీఎం నుంచి రావడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అన్నట్లు మొన్న అల్లూరు జిల్లా టూర్‌కి వెళ్లారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఆ గిరిజన గ్రామానికి తన తోటలో పడిన మామిడిపండ్లను పంపి అక్కడి ప్రజలకు అందజేశారు. దీంతో ఆ గ్రామ ప్రజలు పవన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞత తెలిపారు. ఓ వైపు సినిమాలు, మరోవైపు అధికారులు, ఇంకోవైపు నేతల వరుస సమావేశాలతో నిత్యం బిజీగా ఉంటున్నారు పవన్ కల్యాణ్. దీంతో నియోజకవర్గానికి ఆయన దూరమయ్యారనే వాదన లేకపోలేదు. ఇప్పుడు ఆ గ్యాప్‌ని ఫుల్ చేసుకునే పనిలో పడినట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలో రాఖీ పండగ నేపథ్యంలో నియోజకవర్గంలో 1500 మందికి చీరలు పంపారని అంటున్నారు. రేపటి రోజున డిప్యూటీ సీఎం ప్రజలకు ఇవ్వబోయే గిఫ్ట్ ఏంటంటూ చర్చించుకోవడం మొదలైంది. ఒకవిధంగా చెప్పాలంటే ఆ తరహా పద్దతి ఇప్పటివరకు ఏ రాజకీయ నేతలు పాటించిన సందర్భాలు లేవు. కానీ పవన్ అలా కాదని అంటున్నారు. జరుగుతున్న పరిణామాలు గమనించిన రాజకీయ విశ్లేషకులు పవన్ కొత్త ట్రెండ్ సెట్ చేస్తున్నారని అంటున్నారు. రాబోయే రోజుల్లో పవన్ నుంచి ప్రత్యేక కానుక ఏ ప్రాంతానికి వెళ్తుందో చూడాలి.

# నులిపురుగుల దినోత్సవం లో ఎమ్మెల్యే సత్య ప్రభ





**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు పాఠశాలలో రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ పరిశుభ్రమైన వాతావరణంలో పెరగడం వలన ఆరోగ్యంగా ఉంటారని, దీనివల్ల చదువుపై శ్రద్ధ చూపుతారని కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. బాలల ఆరోగ్య సంరక్షణా బాధ్యత మనమందరం తీసుకోవాలని సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు లంపకలోవ సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ గారు మరియు ఎన్డీయే కూటమి శ్రేణులు, రాచపల్లి వైద్యులు, లు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల ఒంటిమిట్ట మండల అన్ని గ్రామాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు అభిమానులకు అందరికీ ధన్యవాదాలు.

గడికోట శ్రీకాంత్ రెడ్డి
వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**వైయస్సార్ కడప ఆగస్టు 12 ప్రజా జ్యోతి** కార్యకర్తల సహకారంతో, స్థానిక నాయకులు అండతో, ప్రజల దీవెనలతో మరియు దేవుని చల్లని చూపుతో ఈ ఎలక్షన్ ఓటింగ్ ముగిసింది. ఇన్నాళ్లు పార్టీ కోసం పని చేస్తూ, ప్రతి విషయంలో వెన్నంటి ఉంటూ, బాధ్యతగా, నమ్మకంగా నాతో కలిసి నడిచి, ఫ్యాను గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను ఎన్నికలు మొదలైన నాటి నుండి ప్రతిరోజు సమయం ఇచ్చి కష్టపడిన ప్రతి నాయకులకు కార్యకర్తకు , అభిమానులకు అందరికీ ధన్యవాదాలు పోరాటమన్నది కొత్తకాదు. గెలిస్తే పొంగిపోయేది లేదు ఓడిపోతే కృంగిపోయేది లేదు ఫ్యాను గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ శిరస్సువంచి వందనం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేదాకా ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం నిలదీస్తాం ప్రజల పక్షాన నిలిచి కలబడుతాం

# ఘనంగా లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్ ప్రమాణ స్వీకారం





**కాకినాడ ఆగస్టు 12 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ఏలేశ్వరం లింగంపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా పెంటకోట మోహన్, సభ్యులుగా దనేకుల అదృష్టదీపుడు, వేమగిరి ధర్మరత్నం ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలను బలోపేతం చేసి, సేవా ప్రమాణాలను మెరుగుపరచాలని వారు పిలుపునిచ్చారు. నూతన కమిటీ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, రైతులు, సంఘ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరుపుల రామకృష్ణ, యాళ్ల జగదీష్, మేడిశెట్టి బాబీ, వెన్నా శివ, సింగిలిదేవి సత్తిరాజు, అలమండ చలమయ్య, గొల్లపల్లి బుజ్జి, గంటిమల్ల రాజ్యలక్ష్మి, జ్యోతుల పెదబాబు, దాసం శేషారావు, గొంతిన సురేష్, బ్యాంకు రాజు, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, సూతి బూరయ్య, బుద్ద సూర్య ప్రకాష్, చిక్కాల లక్ష్మణరావు, లొండ లోవరాజు, బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, గాబు కృష్ణమూర్తి, గాబు సుభాష్, రామకుర్తి కామేష్, తలపంటి బుజ్జి, గంగిరెడ్ల మణికంఠ, పలివెల శ్రీనివాస్, నూకతాటి ఈశ్వరుడు, పెంటకోట శ్రీధర్, జిగటాపు సూరిబాబు తదితరులు.

# అవయవ దానమే పవిత్ర ప్రాణదానం



భారత్‌లో ప్రతి రోజు 20 మంది రోగులు అవయవ దాతలు దొరక్క చనిపోవడం జరుగుతోంది. ప్రతి 10 నిమిషాలకు ఒక రోగి అవయవ దాన జాబితాలోకి చేరుతున్నారు. ఒక ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా తన అవయవాలను మరొకరి ప్రాణాలు నిలపడానికి చట్టబద్ధంగా ముందుకు రావడం, దాత అవయవాలను రోగికి ఒక ప్రత్యేక వైద్య విధానం ద్వారా అమర్చడాన్ని "అవయవ దానం" లేదా "ఆర్గాన్ డొనేషన్" అని అంటున్నాం.రోగుల మరణాలకు ఒక పెద్ద కారణంగా అవయవ వైఫల్యం నిలుస్తూ, సరైన సమయంలో అవయవ దాతలు ముందుకు రాకపోవడంతో ప్రాణాలు కూడా పోతున్నాయి. ఒక వ్యక్తి శరీరంలోంచి గుండె, మూత్రపిండాలు, కాలేయం, ఊపిరితిత్తులు, క్లోమము లేదా పాంక్రియాస్, ప్రేగులు, చేతులు, ముఖం, కణజాలం, ఎముకల మజ్జ లేదా బోన్ మ్యారో, స్టెమ్ సెల్స్ లాంటి పలు రకాల అవయవాలు తొలగించి, రోగి శరీరంలో అమర్చడంతో ఆ రోగి ప్రాణాపాయం నుంచి బయట పడతాడు. ప్రపంచవ్యాప్తంగా అవయవ దాతలకు, అవయవ అవసర రోగులకు మధ్య అంతరాలు అధికంగా ఉన్నాయి. అవయవ దానం పట్ల ప్రజల్లో అవగాహన లేకపోవడం, అపార్థాలు చుట్టు ముట్టడంతో దాతలు ముందుకు రావడం లేదు. ఈ గంభీర సమస్యను గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం అవయవ దానం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 13 ఆగష్టు రోజున "ప్రపంచ అవయవ దాన దినం" లేదా "వరల్డ్ ఆర్గాన్ డొనేషన్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ అవయవ దాన దినం ఇతివృత్తంగా "పిలుపుకు సమాధానం ఇద్దాం (ఆన్సరింగ్ ది కాల్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 2021లో 1,44,302 అవయవ దానాలు జరిగాయి. భారత్‌లో 12,259 అవయవ దానాలు జరిగాయని, ప్రపంచ అవయవ దానాల్లో 8 శాతం ఇండియాలోనే జరుగుతున్నట్లు తేలింది. అవయవ దానం రెండు రకాలుగా వర్గీకరించబడింది. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి చేసే అవయవ దానంతో పాటు చనిపోయిన వ్యక్తి శరీరం నుంచి సేకరించే అవయవ దానం అనబడు రెండు రకాల అవయవ దానాలు ఉన్నాయి. 1954లో రోనాల్డ్ లీ హెరిక్ అను వ్యక్తి తొలిసారి తన మూత్రపిండాన్ని దానం చేయడంతో ఆయన సోదరుడి ప్రాణాలు నిలిచాయి. ఈ తొలి అవయవ మార్పిడిని విజయవంతంగా పూర్తి చేసిన వైద్యుడిగా డా:

## కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయం.

ప్రమాద బీమా సొమ్ము
రూ 5 లక్షలు అందజేసిన మంత్రి రామానాయుడు.



**పోడూరు, ఆగస్టు 12,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కార్యకర్తల సంక్షేమం, క్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జి పోడూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కుంచర్లపాటి సోమరాజు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ 5 లక్షల ప్రమాద బీమా సొమ్మును మృతుని కుటుంబానికి ఆయన మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం కింద రెండేళ్లకు వంద రూపాయలు చెల్లిస్తే ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తిని తీసుకు రాలేకపోయినా అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు భారతదేశంలో ఏ పార్టీ సభ్యత్వానికి ప్రమాద బీమా సౌకర్యం లేదని, టిడిపి కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకువచ్చారంటూ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోడూరు మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



**రాయచోటి ఆగస్టు 12 ప్రజా జ్యోతి** రాయచోటి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో నిత్య అన్నదానానికి రూ.లక్ష విరాళంగా అందింది. కర్ణాటక రాష్ట్రం బెల్గాం జిల్లా అంకలాగి గ్రామానికి చెందిన ఎం. కెంపయ్య మల్లయ్య అన్నదానం పథకం కింద ఈవో డీవీ రమణారెడ్డికి విరాళం అందజేశారు. అర్చక స్వాములు దాతల పేరు మీద పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీ సత్యనారాయణ స్వామివారి నిత్య అన్నదానానికి 1 లక్ష విరాళం




**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ వాస్తవ్యులు, పోలవరం పవర్ ప్రాజెక్టు సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ కొలగాని వివిఎస్ మూర్తి, రత్న శ్రీ దంపతులు, తమ మనవరాలు చిరంజీవి దువ్వ జయ శ్రీ ఆద్య పేరుమీద శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి నిత్య అన్నదాన పథకానికి రూ. 1,00,000 విరాళం అందించారు. ఆగస్టు 15న అన్నదానం నిర్వహించాలని స్వామివారి దేవస్థాన అధికారులను కోరారు.

## కూటమి అభ్యర్థి గెలుపు సహకరించే ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

కూటమి అభ్యర్థి గెలుపు ఖాయం



**ఒంటిమిట్ట ఆగస్టు 12 ప్రజా జ్యోతి** ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో కూటమి తరఫున పోటీ చేసిన టిడిపి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి గెలుపు ఖాయమని, ఇందుకు సహకరించిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీ చమ్మర్తి జగన్మోహన్ రాజుగారు తెలియజేశారు. ఒంటిమిట్టలో గత కొన్ని ఏళ్లుగా వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు వచ్చిన అవకాశాన్ని అందరి మద్దతుతో విజయం వైపు మళ్ళించామని ఆయన తెలియజేశారు

## అతి పెద్ద భూతల జంతువు ఏనుగు

ఇంద్రుడి వాహనంగా ఐరావతమనే ఏనుగు ఉండడం మనకు తెలుసు. గణేషుడి శిరస్సు కూడా గజ రాజుదే. నేటికీ పలు దేవాలయాల్లో ఏనుగులను దేవుళ్ల ఊరేగింపుల్లో వినియోగించడం జరుగుతున్నది. గజ రాజును చూస్తేనే ఏదో తెలియని ప్రశాంతత అనుభవంలోకి వస్తుంది. గజము, హస్తి, కరేణువు, దంతి, మాతంగం, కుంజరం, వారణం, సింధువు అనబడే పలు పేర్లు కూడా ఉన్నాయి. ఆకారంలో పెద్దది, ప్రజాదరణ కలిగినది, ప్రశాంతతను ప్రసాదించేది, నిదానంగా మనుగడ సాగించేది, భూతలంపై ఆకారంలో అతి పెద్దది అయిన ఏనుగు కూడా నేడు మనుగడ సాధించడం ఒక సవాలుగా మారింది. ఏనుగులు గుంపులు గుంపులుగా నివసిస్తాయి. రోజులో అధిక సమయం విశ్రాంతి తీసుకునే ఏనుగులను అధిక ఆహారం తినే జంతువుగానే కాకుండా ఎక్కువ పేడను వేస్తూ ఎరువును అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒర రోజు దాదాపు 600 పౌండ్ల ఆహారం తిరగలిగానో ఏనుగులు రోజుకు 250 పౌండ్ల పేడను వేస్తాయి. ప్రతి రోజు 200 లీటర్ల వరకు నీటిని తాగుతుంది. ఏనుగుల మనుగడను ప్రధాన అవరోధంగా మానవుడు నిలవడం విచారకరం. టూరిజం, వినోదం, దేవాలయాల్లో సేవల రూపంలో ఏనుగుల ఉనికికే ప్రమాదకరంగా మారుతున్నాడు నవ్య నరుడు. ప్రతి ఏట అక్రమ వేట రూపంలో వేల ఏనుగులను చంపడం కొనసాగుతున్నది. వీరప్పన్ లాంటి సమూహాలు అక్రమ వేటతో ఏనుగులను చంపి వాటి దంతాలను చీకటి బజారులో అధిన ధనానికి అమ్మడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40,000 నుంచి 50,000 వరకు ఏనుగుల జనాభా ఉన్నట్లు అంచనా. ఏనుగులు మూడు జాతులుగా కనిపిస్తున్నాయి.

# బిజెపి ఆధ్వర్యంలో పాలకొల్లులో ఘనంగా జరిగిన తిరంగా యాత్ర.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్. కొట్టి రామం. ఆగస్టు 12.** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం బిజెపి పాలకొల్లు పట్టణ శాఖ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ఘనంగా జరిగింది. భారతీయ జనతా పార్టీ నాయకులు, స్థానిక ఏ ఎస్ ఎన్ ఎం గవర్నమెంట్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు కలిసి 100 మీటర్ల జాతీయ జెండా 100 జాతీయ జెండాలతో భారత మాతాకీ జై అనే నినాదాలతో కెనాల్ రోడ్డులోని గాంధీ బొమ్మల సెంటర్ వద్ద నుండి యడ్ల బజారు వరకు తిరంగా యాత్ర జరిపారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద పట్టణ అధ్యక్షులు కొల్లి కొండా ప్రసాద్ ,మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి ఉన్నమట్ల కబర్ధి , జిల్లా వైస్ చైర్మన్ యర్రంశెట్టి పద్మారావు డి ఆర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్ కె.వి కృష్ణవర్మ లు విద్యార్థులు, స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రజలందరూ స్మరించుకోవాలని, భారతదేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి ప్రజలందరూ జాతీయ భావంతో




ఐకమత్యంగా కృషి చేయాలని తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం, జాతీయ జెండా యొక్క విశిష్టతలను తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యదర్శులు మల్లవోలు సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గవర పవన్ నాయుడు, బోడా కనకరాజు, బేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి, నాళం బాబి,వేరుకొండ దుర్గాప్రసాద్,నందా అప్పలస్వామి పడవల ఉమా శ్రీనివాసు, వినుకొండ శేషాద్రి, బెల్లంకొండ నరసింహారావు, తెలనాకుల కిషోర్ గుప్తా, ధనాని సూర్య ప్రకాష్, గాదె వెంకన్న, బోనం నరసయ్య, తులా రామలింగేశ్వర రావు, శిడగం సురేంద్ర, మండెల రజని, విన్నకోట గోపి,గౌరీ,నాగలక్ష్మి,మైగాపుల పద్మజ, పిట్టా లక్ష్మీనారాయణ, పిరాట్ల శ్రీనివాస్ గారు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీ.బి వ్యాధిపై అవగాహన కార్యక్రమం ..

**పాతపట్నం ఆగస్టు 12, ప్రజా జ్యోతి న్యూస్..** టి.బి వ్యాధిపై అవగాహన కార్యక్రమంలో భాగంగా పాతపట్నం టీబీ యూనిట్ సూపర్వైజర్ పొట్నూరు చిరంజీవి, మెలియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వసుంధర ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వసుంధర గ్రామం వద్ద టీబీ ముక్తాభారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధిపై అవగాహన కల్పించి, వ్యధి నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు వివరించారు. ఈ వ్యాధి కోసం ప్రభుత్వం తరపున ఉచితంగా టెస్టులు, మందులు, పోషకాహారం కొరకు టీబీ ట్రీట్మెంట్ సమయంలో ఆరు నెలలు 6000 రూపాయలు అందిస్తారు. ఎక్కువగా పోషకాహార లోపం వల్ల టీబీ పేషెంట్లు అవుతున్నారు స్వచ్ఛందంగా ప్రజలు వచ్చి పోషకాహారం అందించాలని కోరారు. టీబీ పేషెంట్లు సరిగా మందులు వాడకపోతే ఆ పేషెంట్ ఎం.డీ.ఆర్ టీబీగా మారే అవకాశం ఉంది. ఫలితంగా గ్రామంలో టీబీ పేషెంట్లు ఎక్కువ అవుతారు. ఈ



కార్యక్రమంలో ఎస్ టి ఎల్ ఎస్ ఝాన్సీ రాణి, సి.హెచ్.ఓ దివ్య, ఏ.ఎన్.ఎమ్ మౌనిక,హెల్త్ అసిస్టెంట్ డి.డిల్లేశ్వరరావు , ఆశా కార్యకర్తలు, 104 స్టాఫ్ మరియు గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# ఈ సందర్భముగా జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీమతి ఆనం అరుణమ్మ గారు మాట్లాడుతూ.....

**ఆగస్టు 12 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో ఈ రోజు 17 మందికి పదోన్నతులు మరియు 2 కారుణ్య నియామకపు ఉత్తర్వులు అందించిన జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీమతి ఆనం అరుణమ్మ గారు. జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో సీనియర్ సహాయకులుగా 1 రికి మరియు జూనియర్ సహాయకులుగా 16 మంది ఉద్యోగులకు పదోన్నతులు మరియు 2 రికి కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధాకారి శ్రీ జె. మోహన్ రావు గారితో కలిసి అందచేశారు. ఈ సందర్భముగా శ్రీమతి ఆనం అరుణమ్మ గారు మాట్లాడుతూ, సెప్టంబరు, 2021 నుండి ఇప్పటి వరకు 137 మంది ఉద్యోగులకు వివిధ హొదాలలో పదోన్నతులు కల్పించామని అదే విధంగా 83 మందికి కారుణ్య నియామకపు ఉత్తర్వులు అందించామని తెలియజేశారు. ఈ నెలఖరు లోపు షుమారు 25 మందికి రికార్డు అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించుటకు తగు చర్యలు తీసుకొనబడుతున్నట్లు తెల్పినారు. పదోన్నతులు పొందిన ఉద్యోగులు వారికి కేటాయించిన స్థానాలలో శ్రద్ధగా మరియు బాధ్యతగా పనిచేసి ప్రజలకు మేలు చేకూరేలా విధులు నిర్వహించాలని మరియు పంచాయితి రాజా వ్యవస్థకు ముఖ్యంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయమునకు మంచి



పేరు తీసుకొని రావలని కోరారు. జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో ఎప్పటికప్పుడు పదోన్నతులు మరియు కారుణ్య నియామకాలు త్వరితగతిన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీమతి ఆనం అరుణమ్మ గారితో పాటు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధాకారి శ్రీ జె. మోహన్ రావు గారు మరియు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయపు పరిపాలనాధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రావణమాసంలో రాష్ట్రంలో పేదల ఇళ్ల గృహా ప్రవేశాలు లేనట్లే!

**ఆగస్టు 12 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి)** హౌసింగ్ మంత్రి పార్థసారథి ఎమ్మెల్యే సోమిరెడ్డి నాసిరకం ఇళ్ళను పరిశీలించినా చర్యలు లేవు. ఈ శ్రావణ మాసంలో పిఎంఏవై పథకంలో మూడు లక్షల గృహప్రవేశాలు జరుగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పేర్కొన్నారు.. వాస్తవ పరిస్థితుల్లో రాష్ట్రంలో 30 వేల గృహప్రవేశాలు కూడా జరిగే పరిస్థితి లేదని బిజెపి నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. హౌసింగ్ గృహ నిర్మాణాల పురోగతిని రమేష్ పరిశీలించరు. ఈ జిల్లాలో గత సంవత్సర కాలంగా నిర్మాణాలు ఆగిపోయి ఉన్నాయి. ఎలాగూ నెల్లూరు జిల్లాలో గృహప్రవేశాలు జరగవు. రాష్ట్రంలో కూడా గృహప్రవేశాలు జరిగే వాస్తవ పరిస్థితులు లో నిర్మాణాలు జరగలేదు. రాష్ట్రంలో జరిగిన నిర్మాణాలు అన్నీ కూడా అసంపూర్తిగానే ఉన్నాయి. మౌలిక వసతులు లేకుండా జరిగిన నిర్మాణాలు లబ్ధిదారులకు నివాస యోగ్యం కావు. అసంపూర్ణ గృహాల నిర్మాణం వలన శ్రావణ మాసంలో గృహప్రవేశాలు జరిగే అవకాశం లేదని రమేష్ తెలిపారు.

**కాలితో తంతే పడిపోయే గృహాలను పరిశీలించిన గృహ మంత్రి మాట అధికారులు పట్టించుకోవడం లేదా!**

నెల్లూరు జిల్లాలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సాక్షాత్తు గృహ నిర్మాణ మంత్రి పార్థసారథిని తీసుకువచ్చి కాలితో తంతే పడిపోయే ఇళ్లను చూపించారు. ఆ ఒక్క లేఔట్ లో 65 లక్షల మేర కేంద్ర నిధులు దుర్వినియోగం జరిగాయని తేల్చారు. అయినా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు.. నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణాలు జరిగేందుకు ఎందుకు అనుమతులు ఇవ్వడం లేదో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలి.

**ఉన్న స్కీము రానున్న కొత్త స్కీము రెంటిని 7000 మంది లబ్ధిదారులు కోల్పోతున్నారు**



నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణాలకు ఎంపికైన జాబితా నుండి 7000 మంది లబ్ధిదారుల పేర్లను హౌసింగ్ కార్పొరేషన్ వెబ్ సైట్ నుండి తొలగించారు.. ఆ లబ్ధిదారుల పేర్లు జాబితా రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు కనిపించకుండా చేశారు...... అయితే కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ చేసిన హౌసింగ్ జాబితా లొ ఆ పేర్లు నమోదు అలానే ఉన్నాయి. కేంద్ర మోడీ సర్కార్ కొత్తగా నిర్మించే గృహాల లబ్ధిదారులకు రెండు లక్షల 50 వేల రూపాయలు అందిస్తుంది. రాష్ట్ర హౌసింగ్ జాబితా నుండి తొలగింపబడిన లబ్ధిదారులు ఉన్న పథకాన్ని కోల్పోయి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించే నూతన పథకానికి కూడా అనర్హులుగా మిగులుతున్నారు. హౌసింగ్ అధికారులు ఈ విచిత్ర విధానాలను ఎందుకు చేస్తున్నారో హౌసింగ్ మంత్రి రాష్ట్ర ప్రజలకు వివరణ ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియ్షోగించుకోవాలి రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ



**సిద్ధవటం ఆగస్టు 12** ఒంటిమిట్టలో జరుగుతున్న జెడ్పిటిసి ఉపఎన్నికలలో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ పిలుపునిచ్చారు. ప్రభుత్వం, ఎన్నికల అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసిందన్నారు ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటుచేసుకున్న వెంటనే పోలీసులకు, ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని అన్నారు ఉదయం నుండి ఎన్నికల తీరును పలు పోలింగ్ బూతుల వద్దకు తిరుగుతూ పర్యవేక్షిస్తున్నారు.

## ఆల్ ఇండియా స్థాయి లో మూడో ర్యాంకు సాధించిన

– బీరం కళాశాల విద్యార్థులు



**లక్కిరెడ్డిపల్లి, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గౌహతి – అస్సాం వారు నిర్వహించిన ( అంతర్జాతీయ పాఠశాల ఛాంపియన్షిప్ ) పరీక్షలో బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల లో విద్యనభ్యసిస్తున్న ఎన్. సుదీప్ రెడ్డి, ఎం.వెంకట కార్తీక్ అనే విద్యార్థులు ఆలిండియా స్థాయి లో మూడవ ర్యాంకు సాధించారు. వీరు గౌహతి ఇనిస్టిట్యూట్లో అక్టోబర్ లో జరగబోయే మెయిన్స్ ఎగ్జామ్కు ఎంపిక కావడం జరిగింది.ఈ శుభ విశేషాన్ని బీరం విద్యా సంస్థల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి విద్యార్థులు అధ్యాపకులతో పాలుపంచుకున్నారు.సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాధించాలన్న ఆలోచన మనలో ఉన్నంతకాలం ఎన్ని అడ్డంకులు వచ్చినా విజయాన్ని ఎవరు ఆపలేరు అనిఅన్నారు.జాతీయస్థాయిలో తమ విద్యార్థులు మూడవ ర్యాంకు సాధించడం చాలా గొప్ప విశేషమని తమ పాఠశాల పేరు భారతదేశ కీర్తి పతాకంపై ఎగురుతుందనితెలియజేశారు బీరంకళాశాల పూర్వ విద్యార్థులు ఇండియాలో ఉన్న రకరకాల ఐఐటి కళాశాలలో సాధించిన ర్యాంకుల గురించి చెప్పారు. కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గ్యారల శ్రీనివాస్ గౌడ్...



**ఆగస్ట్ 1 పెద్ద అంబర్పేట్(ప్రజా జ్యోతి)** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ సామాజిక సేవలో భాగంగా ఒక ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందించారు. స్థానిక రాజీవ్ గృహకల్ప కాలనీలో నివసిస్తున్న తాడూరి పుష్పలీల–అంజయ్యల కుమార్తె వివాహానికై రూ.10,000లు అందజేశారు.ఈ సందర్భంగా గ్యారల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సమాజంలో అవసరమున్న కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందించేందుకు తాను సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఆడబిడ్డ తల్లిదండ్రులు ఈ సహాయంపై అపార సంతోషం వ్యక్తం చేస్తూ, కష్టకాలంలో తోడ్పాటు అందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో సైతం గ్యారల శ్రీనివాస్ గౌడ్ పలు సామాజిక సేవా కార్యక్రమాలను పాల్గొన్న విషయం విధితమే...

## మంచి పరిపాలన చేస్తున్న చంద్రబాబు నాయుడు గారికి సంఫీభావంగా సౌత్ మోపూరు గ్రామంలో వందలాది ట్రాక్టర్లతో ర్యాలీ

**నిర్వహించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**



**ఆగస్టు 12 నెల్లూరుజిల్లా ప్రతినిధి( ప్రజా జ్యోతి )** ఆగస్టు 15 నుంచి మహిళలు అందరికీ ఉచిత బస్సు ప్రయాణం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ దివాళా తీసినా నేడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు గారు గాడిన పెడుతున్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దశాదిశా మార్చే పోలవరాన్ని అమరావతిని పరుగులు పెట్టిస్తున్నారు ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యకరమంలో టీడీపీ,బీజేపీ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేశారు.

**ఆగస్టు 12 నెల్లూరు జిల్లా ప్రతి నిధి ( ప్రజా జ్యోతి )** నాయి బ్రాహ్మణులు మన జీవితాల్లో మంచి చెడుల్లో భాగస్వాములుగా ఉంటారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు అజెండాగా చంద్రబాబు పని చేస్తున్నారు. నాయి బ్రాహ్మణులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు. జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసి వెళ్లిపోయారని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. నెల్లూరు నగరంలోని నర్తకి సెంటర్లో నాయి బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తదనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులు ఆర్థికంగా అస్థిరపడాలన్న ఆలోచనతో ఆలయాల్లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణుల గౌరవ వేతనాన్ని 20 నుంచి 25 వేలకు పెంచారని అన్నారు. 40 వేల సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామన్న ఎన్నికల హామీని చంద్రబాబు నాయుడు నెరవేర్చారని కొనియాడారు. నాయి బ్రాహ్మణులు మన జీవితంలో మంచి చెడుల్లో భాగస్వాములుగా ఉంటారని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు హయాం నుంచి తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణులకు అండగా ఉందని ఇదే కాకుండా రాబోయే రోజుల్లో వీరికి మరింత అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ,




ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు ఎజెండాగా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వటం గొప్ప విషయమని కొనియాడారు. నాయి బ్రాహ్మణులను గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఈ సామాజిక వర్గానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ చంచల్ బాబు యాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కప్పిరి శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బర్మశాల్ గుంట ఇళ్ళ సమస్యలను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారిని కలిసి.. తెలియజేసిన.. స్థానిక ప్రజలు.

నెల్లూరు రాంజీ నగర్ ఆఫీసులో వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మరియు నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారిని.. 52 వ డివిజన్ ఇన్ చార్జ్ మహబూబ్ భాషా గారి ఆధ్వర్యంలో బర్మాశాల్ గుంట.. రైల్వే స్థలాల్లో నివసిస్తున్న స్థానిక ప్రజలు కలిశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను చంద్రశేఖర్ రెడ్డి గారికి వివరించారు. బర్మశాల్ గుంట రైల్వే స్థలాల్లో ఉంటున్న తమ నివాసాలను ఈనెల 19వ తేదీ లోపు ఖాళీ చేయాలని రైల్వే వారు తమకు హెచ్చరికలు జారీ చేసి వెళ్లారన్న విషయాన్ని చంద్రశేఖర్ రెడ్డి గారికి వారు తెలియజేశారు. తమ నివాసాలకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే ఇళ్లను తొలగిస్తామని గతంలో కలెక్టర్ గారు ఇచ్చిన హామీ.. నెరవేరక ముందే రైల్వే వారు ఇలా ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం అంటూ చంద్రశేఖర్ రెడ్డి గారి వద్ద వారు తమ



ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి .. తీసుకువెళ్లి.. తమకు సకాలంలో టిడ్కో ఇల్లు.. కేటాయించేలా.. చూడాలని విజ్ఞప్తి చేశారు. బర్మాశాల్ గుంట ఇళ్ల తొలగింపు సమస్యను.. మరోసారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి.. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని చంద్రశేఖర్ రెడ్డి గారు వారికి తెలిపారు. ప్రభుత్వంతో మాట్లాడి.. లబ్ధిదారులకు టిడ్కో.. గృహాలు కేటాయించేలా.. చర్యలు చేపడతామన్నారు

## ఎమ్మార్పీఎస్ గుంతకల్లు పట్టణ,మండల మరియు మహిళా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన రాష్ట్ర కార్యదర్శి స్వామి దాస్ మాదిగ

**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఆర్ జె ప్రకాష్ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ గుంతకల్లు పట్టణ,మండల కమిటీని మరియు ఎమ్మార్పీఎస్ మహిళా నూతన పట్టణ కమిటీని లను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్. స్వామి దాస్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీలను కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాదిగల పైన జరుగుతున్న దాడులను అరికట్టాలని, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యా లను,అత్యాచారాలను, నిరోధించాలని,మహిళల హక్కులను కాపాడాలని ప్రభుత్వానికి తెలియజేస్తూ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని స్వామి దాస్ మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ గుంతకల్లు మండల అధ్యక్షులుగా చిన్న మాదిగ, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున మాదిగ మండల ప్రధాన కార్యదర్శిగా నాగరాజు మాదిగ గుంతకల్లు పట్టణ అధ్యక్షులుగా మోహన్ మాదిగ, గుంతకల్లు పట్టణ ప్రధాన కార్యదర్శిగా రవికుమార్ మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .అలాగే గుంతకల్లు పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలుగా తలారి శిరీష మాదిగ,ఉపాధ్యక్షురాలుగా మాసిపోగు సోనీ మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శిగా జివిఎస్ రామకృష్ణమ్మ, జాయింట్ సెక్రటరీ జయలక్ష్మి మాదిగ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు మాదిగ హక్కుల కోసం, మహిళల హక్కుల కోసం, మహిళల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరము కృషి చేస్తామని మా ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ మాదిగ కి,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ కి జిల్లా నాయకు లకు మండల సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం అనంతపురం జిల్లా నాయకులు వి.ఆదినారాయ ణ, ఎస్సీ ఎస్టీ జేఏసీ గుంతకల్ పట్టణ కార్యదర్శి జన్నే మస్తాన్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జయరాం మాదిగ, వన్నూరప్ప మాదిగ అడవి రాముడు మాదిగ వీరాంజనేయులు మాదిగ, గోవింద మాదిగ, రాంబాబు మాదిగ తదితరులు ఈ ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్నారు.


## రైతులు వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు అందిపుచ్చుకోవాలి





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ఆధునిక యంత్రాలతో వ్యవసాయం లాభసాటి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ లో కిర్లంపూడి మండలం వీరవరం, తామరాడ గ్రామాలకు చెందిన శ్రీ సత్య ఆగ్రో సి హెచ్ సి గ్రూప్, ముద్దు కృష్ణ డ్రోన్ సి హెచ్ సి రైతు గ్రూపులకు రెండు డ్రోన్ లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలొ పురుగు మందులు మరియు సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందనివాటితో అన్నదాతలు ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందని ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందని అందులో భాగంగా ఈరోజు వీరవరం, తామరాడ గ్రామాలకు చెందిన ముద్దుకృష్ణ డ్రోన్ సిహెచ్ శ్రీ గ్రూప్, శ్రీ సత్య ఆగ్రో సిహెచ్ సి రైతు గ్రూపు లకు అందించామని అన్నదాతలనుప్రోత్సహించడానికి రాష్ట్రానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ఈ డ్రోన్లు అందిస్తున్నామని రూ.8 లక్షల రాయితీతో : ఒక్కో యూనిట్ ధర రూ.9.80 లక్షలు. ఇందులో రైతుల వాటా రూ.1.80 లక్షలు. మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా చర్యలు తీసుకుంది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా కిర్లంపూడి మండల వ్యవసాయ అధికారి జి నాగం సుధా మాధురి మాట్లాడుతూ కిర్లంపూడి మండలంలో ఇప్పటికే 3 డ్రోన్లు అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, ఎంపీపీ తోట రవి, మండల టిడిపి అధ్యక్షులు, వీరం రెడ్డి కాశి బాబు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, అనుకుల శ్రీకాంత్, గుడాల రాంబాబు, ఏ ఈ ఓ సురేష్, వి ఏ ఏ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా గండేపల్లి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి



గండేపల్లి మండల మాజీ సభ్యులు బొర్రంపాలెం గ్రామస్తులు శ్రీ యర్రంశెట్టి బాబ్జి గారి కుమారుడు నవీన్ , తేజశ్రీ ల వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన దంపతులకులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమం లో పోకల అనిల్ కుమార్, మాదారపు వీరబాబు,కురుమల్ల నాగేశ్వరావు, అంకం ఓం కృష్ణ,కాయల మణికంఠ, పాలెం బాబీ, గంధం శ్రీను,అడబాల వీరబాబు, మండపాక శివ తదితరులు పాల్గొన్నారు

## డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్

**తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో గత ఎన్నికల అనంతరం నుంచి ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ**



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమళ్ళ నాగేశ్వరరావు, బుదిరెడ్డి శ్రీనివాస్, అంకం ఓం కృష్ణ, గంధం శ్రీను, ముత్యాల సుబ్బారాయుడు, మత్స తిరుపతి రాయుడు, చిరుత తాతజీ,యర్రా సాయి,సూరబతులవీరబాబు,మండపాక శివ అడబాల వీరబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ, కోలమూరి బుజ్జి, ఎలిగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారుద

## ఎస్కేపి కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం




**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):**స్థానిక కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో మంగళవారం డా. ఎస్సార్ రంగనాథన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని కళాశాల గ్రంథాలయ ఇన్చార్జ్ ఎస్. జహారుల్లా అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన కళాశాల చరిత్ర అధ్యాపకులు డా. కే గోపి నాయక్ మాట్లాడు తూ ప్రతి విద్యార్థి తప్పనిసరి గా గ్రంథాలయానికి విచ్చేసి జ్ఞానాన్ని పెంపొందించుకోవా లని తద్వారా విజ్ఞానవంతులు కావాలని ఆకాంక్షించారు. అలాగే ఈ కార్యక్రమం లో పాల్గొన్న అధ్యాపకులు ఎం జాకీర్ హుస్సేన్,ఎన్ ఏ అల్తాఫ్ ప్రసంగిస్తూ రంగనాథన్ గారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డా. సి బాలకృష్ణ, లైబ్రేరియన్ ఎం.మల్లేష్,రికార్డ్ అసిస్టెంట్ సి.నరసింహులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూల దినోత్స





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి మండలం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట రవి చేతుల మీదుగా ఎన్ డిడి పోస్టును ఆవిష్కరించారు. కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టరు నాయక్ ఆద్వర్యంలో కిర్లంపూడి ఎంపిపి మైయిన్ పాఠశాల లో విద్యార్థులు కు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. వీరవరం గెద్దనాపల్లి కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు . ఈసందర్భంగా ఎంపిపి తోట రవి మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు అందరూ ఈఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలి అన్నారు. దీని వలన కడుపులో నులు పురుగుల నివారించవచ్చు అన్నారు. విద్యతోపాటు ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలన్నారు. ఈకార్యక్రమంలో కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చినబాబు గుడాల రాంబాబు కాళ్ళ వెంకటేష్ గొల్లపల్లి సూరిబాబు గెద్దనాపల్లి వైద్యాధికారి అభిషేక్ వీరవరం ప్రాథమిక వైద్యులు డాక్టర్ స్వాతి ఉన్నారు .

# ఎమ్మెల్యే జ్యోతుల ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన నాయి బ్రాహ్మణ సంఘం





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** నాయి బ్రాహ్మణ కుటుంబాలకు అండగా సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ పై హర్షం వ్యక్తం చేసిన నాయి బ్రాహ్మణలు స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శి సాంబేరపు వరప్రసాద్ ఆధ్వర్యంలో జగ్గంపేట నాయి బ్రాహ్మణ సంఘం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయనందమూరి తారకరామారావు కి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నాయి బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీ అండగా ఉన్నారని నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అందులో భాగంగా సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించి నాయి బ్రాహ్మణుల కుటుంబాలను ఆదుకున్నాయని అదే విధంగా ఆదరణ పథకం కూడా అందించి మాకు ఎప్పుడు అండగా ఉంటున్న టిడిపి మా కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కూడా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, మల్లువలస ఈశ్వరరావు, ఎస్ వెంకటేశ్వరరావు, కే నూకరాజు, కే రాముడు (కృష్ణ), ఎం సుందరం, ఎస్ వీరకుమార్, ఎం మణికంఠ, కే జగదీష్, జి సతీష్, ఏ ప్రసాద్, కే శ్రీను, ఆర్ రమేష్, ఏ బుజ్జి, ఏ రాజేష్, ఎం రాజారావు, ఎం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ విద్యార్థిని దేవిశెట్టి దివ్య ప్రభ ప్రతిభ





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** 92.04 మార్కులతో ఉత్తీర్ణత సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మెగా డీఎస్సీ కోచింగ్ తీసుకుని డీఎస్సీ ఫలితాలలో92.04 మార్కులతో ప్రతిభ క నపరిచిన దేవిశెట్టి దివ్య ప్రభను ఘనంగా సత్కరించి అభినందించి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ . ఈ సందర్భంగా దివ్య ప్రభ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులమైన మాకు గోకవరం మండలంలో నిర్వాసితులుగా ఉంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో జగ్గంపేట వచ్చినప్పుడు ఒక అమ్మాయి పెన్ను అందించి మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పెన్నుతో మెగాడీఎస్సి పై మొట్ట మొదటి సారి పెట్టాలని కోరడం జరిగిందని అందులో భాగంగా చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే మొదటి సంతకం గా మెగా డీఎస్సీ పై పెట్టడం జరిగిందని, ఇదే అవకాశంగా డీఎస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరికతో ఆశగా ఎదురుచూస్తున్న నాకు సోషల్ మీడియాలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా మెగా డీఎస్సీ కి కోచింగ్ అందిస్తున్నారని తెలిసి అందులో చేరడం జరిగిందని, ఉభయ రాష్ట్రాల్లోని కార్పొరేట్ పేకాలిటీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులను తీసుకొచ్చి అత్యుత్తమ కోచింగ్ అందించడమే కాకుండా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా,టీచర్ ఎలిజిబిలిటీ టెట్, డీఎస్సీ మెటీరియల్ తోపాటు ఉచిత భోజనం వసతి కల్పించడం , ఇబ్బందులు లేకుండా బస్సు షెల్టర్ నిర్మించడం, ప్రతిరోజు ప్రైవేట్ క్లాసులు చెప్పించి మళ్లీ ప్రైవేటు బస్సులలో మా గమ్యస్థానాలకు చేర్చడం మే కాకుండా జ్యోతులనెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణిమ్మ వచ్చి మా యోగక్షేమాలు, వసతులతో పాటు మాకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారని అదేవిధంగా జ్యోతుల నవీన్ కుమార్ కూడా నిరంతరం మాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మాకు ఏమేమి కావాలో అవన్నీ సమకూర్చే వారిని ,ఈరోజు ఈ డీఎస్సీలో ఇన్ని మార్కులు సాధించానంటే అది ఒక జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందించిన కోచింగ్ వల్లే సాధ్యమైందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, కందుల చిట్టిబాబు, కంటే ఉదయభాస్కర్, తోలేటి సూర్యనారాయణ, నీలం చక్రధర్ రావు , పడాల బాలాజీ , ముమ్మిడివరపు సురేష్, గద్దే మారుతి , పుర్రె సూరన్న తదితరులు పాల్గొన్నారు.

# "గిరిజన హక్కుల పరిరక్షణకు పక్కా హామీ కావాలి:

మైనింగ్ బిల్లుపై ఎంపీ మద్దిల గురుమూర్తి

**ఆగస్ట్ 12 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** మైనింగ్ రంగానికి సంబంధించిన ప్రధాన సవరణలతో కూడిన మైన్స్ అండ్ మినరల్స్ సవరణ బిల్లు - 2025పై జరిగిన చర్చలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ బిల్లులోని కొన్ని అభివృద్ధి దిశగా తీసుకున్న చర్యలను స్వాగతించడంతో పాటు, కొన్ని లోపాలను హైలైట్ చేశారు. ఈ బిల్లులో ముఖ్యంగా లోతైన ఖనిజాల అన్వేషణకు 10% నుంచి 30% వరకూ లీజు విస్తరణకు అవకాశం ఇవ్వడం, స్ట్రాటజిక్ మినరల్స్‌పై అదనపు ఛార్జీల మినహాయింపు, కాప్టివ్ మైన్స్ పై విక్రయ పరిమితుల తొలగింపు, ఖనిజాల ట్రేడింగ్ కోసం మినరల్ ఎక్స్చేంజ్‌ల ఏర్పాటు, నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ డెవలప్మెంట్ ట్రస్ట్ మార్పు వంటి సానుకూల అంశాలు ఉన్నాయని ఎంపీ తెలిపారు. అయితే, ఈ బిల్లు గిరిజనుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణలు పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం, ఆర్టికల్ 338 ఏ(9) ప్రకారం గ్రామ సభల అనుమతి తప్పనిసరి అయినా, బిల్లులో వాటిని ప్రస్తావించకపోవడం బాధాకరం అన్నారు. నియంగిరి, సమతా కేసులలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను బిల్లు విస్మరించడం ఆందోళన కలిగిస్తున్నదని ఆయన అన్నారు. నెల్లూరు జిల్లాలో అక్రమ మైనింగ్ కొనసాగుతుండగా, చట్టబద్ధంగా నడుస్తున్న మైన్స్‌ను మూసివేయడం వల్ల రాష్ట్రానికి వచ్చే ఆదాయం రూ.150 కోట్ల నుంచి రూ.40 కోట్లకు పడిపోయిందని చెప్పారు. మూతపడిన మైన్స్ పారదర్శకంగా పునఃప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏపీ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.9 వేల కోట్ల నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్ల జారీ చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. దీనిలో ఆర్‌బీఐ డైరెక్ట్ డెబిట్ మాండేట్ కలిగి ఉండటం వల్ల, ప్రైవేట్ డెబెంచర్ ట్రస్టీ ద్వారా స్టేట్ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నేరుగా నిధులు విత్ డ్రా చేసే అవకాశం ఉందని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(3) ఉల్లంఘనకు సమానమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం సంక్షోభంలోకి వెళ్లిపోయిందని, రాజకీయ కక్ష సాధింపులకు రాష్ట్ర యంత్రాంగాన్ని దుర్వినియోగం పేర్కొన్నారు. తిరుపతి



డిప్యూటీ మేయర్ ఎన్నికల సందర్భంగ తనపై జరిగిన దాడిని, బెదిరింపులను, ఓటు హక్కు నుంచి తమను అడ్డుకోవడాన్ని ఆయన ప్రస్తావించారు. అలాగే సహచర మిథున్ రెడ్డి అరెస్టు కూడా రాజకీయంగా ప్రేరితమైన చర్యలలో భాగమేనని విమర్శించారు. చివరగా బిల్లులోని పాజిటివ్ అంశాలను అమలు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అవి రాజ్యాంగం, గిరిజన హక్కులు, ఆర్థిక పారదర్శకతను ఉల్లంఘించకుండా ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి మాధుర్యంగా ఉండాలే గానీ, అది న్యాయం, సమానత, ప్రజాస్వామ్యంపై దాడి అయ్యేలా ఉండకూడదని స్పష్టం చేస్తూ బిల్లుకి మద్దతు తెలిపారు.

# ఆర్టీసీ సమస్యలు పరిష్కారం కొరకు ప్రభుత్వం చొరవ చూపాలి

**గోపవరం ఆగస్ట్ 12( ప్రజా జ్యోతి న్యూస్)** పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జేపీసీ కన్వీనర్ ఏపీ ఎన్జీజీవో బద్వేల్ తాలూకా అధ్యక్షుడు టి.నరసింహారెడ్డి అన్నారు. పట్టణం లోని ఈరోజు డిపో గేట్ వద్ద జాతీయ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ అధ్వర్యంలో ధర్నా జరిగింది .ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు %ఐఆర్% లని తక్షణమే చెల్లించాలన్నారు . వెంటనే ఐ.ఆర్ ప్రకటించాలన్నారు . విశాఖ స్టీల్ ప్లాంట్ డిపో తరలించడం వెంటనే ఆపాలి అన్నారు. సుమారు సంస్థలో ఏడివేల పైగా ఖాళీలు ఉన్నాయని .డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలన్నారు. గ్యారేజ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. జాతీయ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జనార్ధన్ రావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్ లను వెంటనే ఇవ్వాలని. అలాగే ఉద్యోగులకు ఆనారోగ్య సెలవులలో పూర్తి జీతం చెల్లించాలన్నారు. స్థానం లో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆర్టీసీ సంస్థ ద్వారా నే వేతనాలు చెల్లించాలన్నారు. తీవ్రమైన అనారోగ్యాలతో బాధపడుతున్న ఉద్యోగులను ఓడీ లుగా పరిగణించాలన్నారు . పై సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వంపై డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివరామిరెడ్డి మజ్దూర్ యూనియన్ నాయకులు చిన్నప్పరెడ్డి, చంద్రయ్య , శ్రీధర్ , సుమారు రెండు వందల మందికి పైగా కార్మికులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఈ ధర్నాలో పాల్గొనడం జరిగింది.




## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు 919 వ రోజు అన్నప్రసాద వితరణ



**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** మంగళవారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు 919 వ రోజు అన్న ప్రసాద వితరణ తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ్ చేతుల మీదుగా జరిగినది. అనంతరం రామ్ చరణ్ తేజ్ మాట్లాడుతూ శ్రావణమాసం మంగళవారం పురస్కరించు కొని పెద్ద సంఖ్యలోస్వామివారి భక్తులు రావడం జరిగినది. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నం లేనిది ఏ ప్రాణి జీవించలేదు అన్నం ఎటువంటి లోటు లేకుండా దొరకడం అంటే సాక్షాత్ ఆ కాశీ అన్నపూర్ణ అమ్మవారి అనుగ్రహం తప్పనిసరి కావాలి ఆ అన్నపూర్ణాదేవిని నిత్యం కొలిచేవారికి అన్న ప్రసాదలకు ఎటువంటి లోటు ఉండదు వచ్చిన భక్తాదులు అందరూ కడుపునిండా భోజనం చేసి రుచికరమైన భోజనం పెట్టి నందుకు భక్తాదులు సంతోషం తెలియజేశారు.అన్ని దానాల లో అన్నదానం గొప్పది.అన్న దానం అనేది ఒక యజ్ఞంలా భావించి ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తాదులు అందరూ భాగస్వా ములు కావాలని రామ్ చరణ్ తేజ తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మల్లికార్జున స్వామి, శివరత్న,మురళి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కభజనలో నంది అవార్డు పొందిన చిత్ర కి ఘన సన్మానం




**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** చెక్కభజనలో నంది అవార్డు పొందిన గుంతకల్లు పట్టణానికి చెందిన చిత్రాలని మంగళవారం ప్రజానాట్య మండలి జిల్లా బాధ్యులు కృష్ణమూర్తి జి జి జి రావు విజ్ఞాన కేంద్రం గుంతకల్లు పట్టణ కన్వీనర్ సురేంద్రబాబు, ఐద్వా పట్టణ మహిళా సంఘం అధ్యక్షులు జ్యోతి కెవిపిఎస్ జిల్లా నాయకులు జగ్గిలి దినేష్ ఆధ్వర్యంలో చిత్ర ని ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ మన గుంతకల్లు ప్రాంతం నుంచి నంది అవార్డు అందుకున్న చిత్రాను ప్రశంసిస్తూ ఈమె మన గుంతకల్లు వాసి అయినందుకు ఎంతో గర్వపడుతున్నామని కళాకారులకు ఎంతో గుర్తింపు తెచ్చినటువంటి చిత్రాను అభినందించడం హర్షించే విషయమని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో గొప్ప ప్రాచుర్యం ఉన్న మన రాయలసీమ ప్రాంతంలోనే ఎక్కువ ఆదరణ పొందిన చెక్కభజన నుండి ఎంత గొప్ప విషయమని ఇలాంటి కళలను ప్రోత్సహించడం చాలా మంచి విషయమని కొనియాడారు. ఇలాంటి కలలో చిత్ర మరిన్ని అవార్డులు అందుకోవాలని అత్యుత్తమ గాయని గా ఎన్నో శిఖరాలు అందుకోవాలని కొని ఆడారు. ఇలాంటి కళాకారు లను ప్రభుత్వం గుర్తించి వీరికి ఆర్థిక చేయూతను మరియు అన్ని రకాలుగా ఆదుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం నాయకులు షకీరా, సుగుణ, సరస్వతి , సాకే నాగరాజు, రాము నాయక్ , షాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ పి ఓ సిసి ఆంజనేయులు సేవలు మరువలేనివి

ఏపీఎం రాధాకృష్ణ



**ప్రజా జ్యోతి తుగ్గలి** ఎఫ్ పి ఓ సిసి బండారి ఆంజనేయులు చేసిన సేవలు మరువలేనివని ఏపీఎం రాధాకృష్ణ కొనియాడారు. ఎఫ్ పి ఓ సిసి బండారి ఆంజనేయులు పల్లవి క్లస్టర్ సిసి గా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా సిబ్బంది మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఆయనకు సన్మాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఏపీఎం రాధాకృష్ణ ఆయన కి శాలువ,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో సీసీలు కరీం,కె ఆంజనేయులు,రామకృష్ణ, మూర్తజ్, ఉపాధ్యక్షుడు దేవేంద్రయ్య,ట్రెజరీ సరస్వతి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సభ్యులు వీరభద్రప్ప, గోవిందరాజులు అంజి, శ్రీనివాసులు,రామకోటేశ్వర నాయుడు, అకౌంటెంట్ త్రివేణి (ఎం ఎస్), స్వాతి(ఎఫ్ పి ఓ), ఫార్మమిత్రలు రవికుమార్ రెడ్డి,రామ్ నాయక్, వివోఏ లు,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి




**బాపట్ల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు .మండలాల్లో మిగిలి ఉన్న 46 పనులను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవోలకు ఆదేశించారు. లక్ష్య సాధనలో ముందున్న అధికారులకు ఆగస్టు 15న ప్రశంస పత్రాలు అందజేస్తామని తెలిపారు. జాబ్ కార్డులు లేని అర్హులైన కుటుంబాలను గుర్తించి ఇవ్వాలని సూచించారు.పి4 కార్యక్రమం కింద బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేయడంలో లోపాలపై ఆరాతీశారు. సీడ్ బేస్డ్ సర్వేను 100 పర్సెంట్ పూర్తి చేయాలని హెచ్చరించారు. డెంగ్యూ నివారణ కోసం వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఇంటింటికి కరపత్రాలు, వాల్ పోస్టర్లు ఉంచి అవగాహన కల్పించాలని సూచించారు. కేసులు నమోదైన గ్రామాల్లో ఫాగింగ్, ఆయిల్ బాల్స్, యాంటీలయాటిక్ స్ప్రే తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. టైఫాయిడ్ నివారణ కోసం త్రాగునీటిని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని, డ్రైనేజీ కలుషితం కాకుండా పర్యవేక్షించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. సమీక్షలో పిడి గ్రామా విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, పంచాయతీరాజ్ ఈఈ వేణుగోపాల్ రెడ్డి, డీఎల్డీఓలు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# సరైన ప్రిస్క్రిప్షన్ సరైన రక్షణ

**మహిళల భవిష్యత్తు రక్షించండి – ఆర్డీవో శ్రీనివాస్**
**మెడికల్ స్టోర్ యాజమాన్యం మరియు ఫార్మసిస్ట్‌లకు ముఖ్య సూచనలు చేసిన ఆర్డిఓ**

**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** సరైన ప్రిస్క్రిప్షన్ సరైన రక్షణ" మహిళల భవిష్యత్తు రక్షించండి అంటూ మెడికల్ స్టోర్ యాజమాన్యం మరియు ఫార్మసిస్ట్‌లకు ఆర్డీవో శ్రీనివాస్ ముఖ్య సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యక్రమంలో మెడికల్ స్టోర్స్ యజమానిలు మరియు ఫార్మసిస్ట్ లతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్, డీఎస్పీ శ్రీనివాస్, డ్రగ్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి,మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, సీఐ మనోహర్,తాసిల్దార్ రమాదేవి, పీపీ యూనిట్ డాక్టర్లు గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని మెడికల్ స్టోర్ యాజమాన్యం మరియు ఫార్మసిస్ట్‌లు తప్పనిసరిగా చేయబడిన వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఏంటిపి (మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ) కిట్స్ అమ్మకాన్ని పూర్తిగా నిషేధించబడింది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం %-% 1971 ప్రకారం అబార్షన్ కోసం ఎంటిపి కిట్స్ వినియోగం కేవలం అర్హత కలిగిన వైద్యుల పర్యవేక్షణలో, సురక్షితమైన ఆసుపత్రులు లేదా క్లినిక్స్‌లో మాత్రమే జరగాలి. డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎంటిపి కిట్స్ అమ్మకం లేదా కొనుగోలు చేయడం చట్ట విరుద్ధం మాత్రమే కాకుండా మహిళల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం కలిగిస్తుంది తెలిపారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ వైద్య పర్యవేక్షణ లేకుండా ఈ కిట్స్ వాడడం వల్ల అధిక రక్తస్రావం, గర్భాశయం ఇన్ఫెక్షన్, భవిష్యత్ గర్భధారణ సమస్యలు, ప్రాణాపాయం లాంటివి సంభవించే అవకాశం ఉంటుంది. అందువల్ల మహిళల ఆరోగ్యం మరియు ప్రాణ భద్రతను కాపాడుకోవడం అందరి సామాజిక బాధ్యత, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఫార్మసీ లైసెన్స్ రద్దు, జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఎంటిపి కిట్స్ వినియోగం ఎప్పుడూ వైద్యుల సూచనతో మాత్రమే జరగాలి, స్వయంగా లేదా ప్రిస్క్రిప్షన్ లేకుండా వాడటం ప్రమాదకరం, చట్టాన్ని అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు మరియు శిక్షలు తప్పవు. మహిళల ఆరోగ్యం, భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత, చట్టబద్ధమైన




మార్గంలోనే ఔషధాల అమ్మకం జరగాలి తెలిపారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రిస్క్రిప్షన్ లేని ఎంటిపి కిట్ విక్రయం చట్టవిరుద్ధం, మహిళల ఆరోగ్యం మన బాధ్యత, సరైన వైద్య సలహా లేకుండా ఎంటిపికిట్ వాడొద్దు, చట్టాన్ని పాటించండి జీవితాలను రక్షించండి, అనుమతి లేని అమ్మకాలు కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిపి యూనిట్ గుంతకల్లు డాక్టర్స్ గంగాధర్, హరిత, అరుణ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ ఎం ఓ అసిస్టెంట్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ కే పి. కళాశాల (అటానమస్) విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** ఎస్కెపి ప్రభుత్వం డిగ్రీ కళాశాల (అటానమస్), గుంతకల్లు నందు మంగళవారం జంతుశాస్త్ర విభాగం,రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్.ఎస్.ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో 'నేషనల్ డీ వార్మింగ్ డే' "నులి పురుగుల నిర్మూలన దినోత్సవం" జరుపుకోవడం జరిగింది .నేషనల్ హెల్త్ మిషన్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో, కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాను సారం కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా ఆల్బెండజోల్ టాబ్లెట్స్( 400ఎంజి) పంపిణీ చేయడం జరిగింది.కళాశాల జంతు శాస్త్ర విభాగ అధిపతి శ్రీమతి బి. జమీల బీబి గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. డాక్టర్ యుగంధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏలిక పాములు లేదా రౌండ్ వార్మ్స్ సంక్రమణ కు దేశవ్యాప్తంగా అనేకమంది గురవుతుంటారని ,దీని నివార ణకై ప్రతి విద్యార్థి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు.నులిపురుగుల గుడ్లతో కలుషితమైన ఆహారము,నీరు ద్వారా వాటి లార్వాలు మన జీర్ణ వ్యవస్థలో కి ప్రవేశించి అక్కడ నుండి అనేక అవయవాలలోకి చొచ్చుకొని పోయి శరీరంలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తాయ ని ,అలాగే ఈ లార్వాలు మెదడులోకి వెళ్తే చాలా ప్రమాదమని కోమాలోకి వెళ్లడం కూడా జరుగుతుందని కావున ఈ లార్వాలు నులి పురుగులు నాశనం చేసేటు వంటి మాత్రలు తప్పకుండా వేసుకోవాలని సూచించారు. అలాగే హానికర సూక్ష్మ క్రిములతో కలుషితమైన




ఆహారం తీసుకోవడం వల్ల విద్యార్థులకు పోషకాహార లోపము, రక్తహీనత లాంటి సమస్యలతో పాటు శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు కలుగుతాయని ,అందువల్ల చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డాక్టర్ రఘునందన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ హానికర సూక్ష్మ క్రిముల రకాలు, వాటి సంక్రమణ పద్ధతులను విద్యార్థులకు తెలియజేసి పరిశుభ్రమైన ఈగలు వాలని ఆహారం, శుభ్రమైన నీరు తీసుకోవాలని సూచించారు.అలాగే అంబేద్కర్ నగర్ హెల్త్ సూపర్వైజర్ గ్రేస్ పద్మలత విద్యార్థులకు చేతులకు కడుక్కునేటు వంటి పద్ధతు లను వివరిస్తూ చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులతో రకరకాల పద్ధతుల్లో చేతులను శుభ్రపరచుకు నేటువంటి విధానాలను ప్రాక్టీస్ చేయించారు. అనంతరం విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలు వేయించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ పి.గంగాధర్,డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, హెల్త్ సూపర్వైజర్ గ్రేస్ పద్మలత, హెల్త్ అసిస్టెంట్ కామాక్షి,ఆశా వర్కర్స్,మహిళా కానిస్టేబుల్స్ సునీత,అలాగే కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నారాయణ,ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగరాజు, అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో పత్తికొండ లో ఎడ్లబండ్ల,ట్రాక్టర్ లతో ఘనంగా ర్యాలీ

**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసినందుకుగాను రైతన్నలంతా కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ కి భారీ ట్రాక్టర్, ఎడ్ల బండ్లు ర్యాలీతో కృతజ్ఞతలు తెలిపారు.కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో పత్తికొండ లో ఎడ్లబండ్ల,ట్రాక్టర్ లతో ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగినది. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ర్యాలీని ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. అంబేద్కర్ కూడలి నుండి ప్రధాన రహదారులు మీదుగా మార్కెట్ యార్డ్ వరకు ట్రాక్టర్, ఎడ్ల బండ్ల ర్యాలీ రైతన్నల హర్షధ్వానాలతో పండుగ వాతావరణంలో కొనసాగింది. పెద్ద ఎత్తున రైతులు తమ ఎడ్ల బండ్లు మరియు ట్రాక్టర్లతో ర్యాలీలో కదం తొక్కి ఉత్సాహంగా ముందుకు సాగారు.ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాతలకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం వాటా 5000 రూపాయలు కేంద్రం వాట 2000 రూపాయల కలుపుకుని రైతుల అకౌంట్లో ?7,000 జమ చేస్తున్నామని అన్నారు. పత్తికొండ నియోజకవర్గం లో 54 వేల 774 మంది ౖతులకు 27.387 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచారని కానీ కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ పరికరాలు అందజేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే రైతులకు వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పరికరాలు



సబ్సిడీ కింద అందజేశామన్నారు. ఈనెల 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే ఇచ్చిన హామీలు అమలు చేశామన్నారు.

# పరిశుభ్రతతోనే విద్యార్థుల ఆరోగ్యం కాపాడవచ్చు

**బాపట్ల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు.చేతులు శుభ్రంగా కడుక్కోకపోతే సూక్ష్మజీవులు కడుపులోకి చేరి రక్తహీనత వంటి సమస్యలు కలుగుతాయని, మూడు నెలలకు ఒకసారి నులిపురుగుల మందులు వాడాలని సూచించారు. భోజనం తినే ముందు, తిన్న తర్వాత, మరుగుదొడ్డికి వెళ్లిన తర్వాత తప్పనిసరిగా చేతులు కడుక్కోవాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల ఆరోగ్యానికి పరిశుభ్రతే ప్రథమ రక్షణ కవచమని కలెక్టర్ అన్నారు. బాల్య దశలో ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో పి. గ్లోరియా, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా



వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రత్న మన్మోహన్, మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి ఆర్‌బిఎస్‌కె పీవో డాక్టర్ లలితా రాజేశ్వరి, డాక్టర్ మౌనిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐవైయం గుంతకల్లు పట్టణ కమిటీ ఎన్నిక



**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** ఇండియా యూత్ మూమెంట్ యూనిట్ (ఐవైఎం) కార్యాలయంలో మంగళవారం సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఐ వై ఎం అనంతపురం జిల్లా బాధ్యులు జనాబ్ హబ్ ఆధ్వర్యంలో ఐ వై ఎం 2025-27 సంవత్సరాలకు నూతన సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఐవైఎం గుంతకల్లు పట్టణ అధ్యక్షునిగా షేక్ ఖాజా ముక్తియార్ (మైను), కార్యదర్శిగా షేక్ షేక్షా వలి, కోశాధికారిగా కే.అబ్దుల్ రహిమాన్,ఉపాధ్యక్షులు సయ్యద్, తన్వీర్ అహ్మద్, సహ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, సహ కోశాధికారిగా హుస్సేన్ ఖాన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అబ్దుల్ ఆజీజ్, తాహిర్, అబ్దుల్ రహిమాన్,ఇమ్రాన్, రఫీక్,నదీమ్,అయ్యూబ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**బద్వేల్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి న్యూస్)** పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జేఏసీ ఛైర్మెన్ ఏపీ ఎన్‌జీవో బద్వేల్ తాలూకా అధ్యక్షుడు టి.నరసింహారెడ్డి డిమాండ్ చేశారు స్థానిక పట్టణంలోని ఆర్టీసీ డిపో గేటు వద్ద మంగళవారం ఏ పి పి టి డి జాతీయ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా నరసింహారెడ్డి మాట్లాడుతు పెండింగ్ లో నున్న నాలుగు డి ఎ లని తక్షణమే చెల్లించాలన్నారు వెంటనే ఐ.ఆర్ ప్రకటించాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ డిపో తరలించడం వెంటనే ఆపాలన్నారు. సుమారు సంస్త లో ఎనిమిది వేళ ఖాళీలు ఉన్నాయని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వార బర్తీ చేయాలన్నారు. గ్యారేజ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. జాతీయ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జనార్ధన్ రావు మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్ లను వెంటనే కల్పించాలన్నారు. ఉద్యోగులకు అనరోగ్య సెలవులలో పూర్తి జీతం చెల్లించాలన్నారు. ఈ హెచ్ ఎస్ స్థానం లో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంస్తల ద్వార వేతనాలని చెల్లిం చాలన్నారు. తీవ్రమైన అనరోగ్యలతో బాధపడుతున్న ఉద్యోగులను ఓడీ లుగా పరిగనించలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శివరామిరెడ్డి మజ్దూర్ యూనియన్ నాయకులు చిన్నప్పరెడ్డి, చంద్రయ్య , శ్రీధర్ , సుమారు రెండు వందల మందికి పైగా కార్మికులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నాలో పాల్గొన్నారు.ం

## గుంటూరు ఎన్ సి సి క్యాంటీన్‌లో సౌకర్యాలు పెంచాలని విజ్ఞప్తి రాష్ట్ర మాజీ సైనిక సంఘం




**గుంటూరు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గుంటూరు ఎన్ సి సి క్యాంటీన్‌లో మాజీ సైనికులు, వీరనారీమణులకు సౌకర్యాలు పెంచాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కోరారు. గుంటూరు ఎన్ సి సి గ్రూప్ కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన కల్నల్ దూబేతో మంగళవారం బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల మాజీ సైనిక సంఘాల నాయకులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, ఇటీవల తొలగించిన వీరనారీమణులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, క్యాంటీన్‌లో నిత్యావసర వస్తువులు కొరత లేకుండా చూడాలని, సీనియర్ మాజీ సైనికులు, మహిళలు గంటల తరబడి లైన్లలో నిలబడకుండా సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో మూడు జిల్లాల సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను లేవనెత్తగా, వాటిపై కల్నల్ దూబే సానుకూలంగా స్పందించారు. తన పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించి, మిగిలినవాటిని ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హామీఇచ్చారు.కార్యక్రమంలో సుంకర శేషగిరి రావు, ఈశ్వరయ్య, గోవిందరావు, పెద్ది వెంకట రామిరెడ్డి, నరసింహం, షేక్ మస్తాన్, సత్యనారాయణ రెడ్డి, షేక్ సుభాని, షేక్ సుల్తాన్, మహమ్మద్ గౌస్, ముహమ్మద్ ఆయుబ్, టి. సుబ్బారావు, కనపర్తి మహారాజు, వీరబ్రహ్మం, షేక్ మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్

**- 96.4 మార్కులతో విజయం సాధించిన అన్నెపు శేషాద్రి నాయుడు**

**- ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన తోలాపి సర్పంచ్ ప్రతినిధి పప్పల రాధాకృష్ణ,గ్రామస్తులు**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** మంగళవారం నాడు విడుదలైన మెగా డీఎస్సీ ఫలితాల్లో పొందూరు మండలం తోలాపి గ్రామానికి చెందిన అన్నెపు శేషాద్రి నాయుడు తన ప్రతిభ చాటుకున్నాడు. ఎస్.జి.టి విభాగం లో 96.4 మార్కుల ఉత్తీర్ణతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సాధించి ఘన విజయాన్ని కైవసం చేసుకున్నాడు. ఈయన తల్లిదండ్రులు అన్నెపు ధర్మారావు ఝాన్సీ .వీరువురు కూడా ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలోనే కొనసాగుతున్నారు. తల్లిదండ్రులనే స్ఫూర్తిగా తీసుకుని నేడు రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సాధించడం పట్ల వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన అన్నెపు శేషాద్రి నాయుడికి తోలాపి గ్రామ సర్పంచ్ ప్రతినిధి,జిల్లా ఉద్యోగుల , పెన్షనర్ల విభాగం అధ్యక్షులు పప్పల రాధాకృష్ణ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. టెట్ ఫలితాల్లోనే స్టేట్ ఫస్ట్ సాధించడమే కాకుండా మెగా డీఎస్సీ లో కూడా మొదటి ర్యాంకు సాధించడం తోలాపి గ్రామానికే గర్వ కారణం అని తెలిపారు. ఈయనతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు , గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# ఒక మాత్ర తో నులిపురుగులను నివారిద్దాం

డాక్టర్ జి.రాజేష్ కుమార్ మెడికల్ ఆఫీసర్

**బద్వేల్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల మరియు తిరువెంగళపురం ఉన్నత పాఠశాల పర్యవేక్షణలో భాగంగా అన్ని ప్రభుత్వ,ప్రైవేట్, అంగన్వాడి సెంటర్ నందు జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ మానవ శరీరంలో ఈ నులిపురుగులు ఉండటం వలన ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులకు రక్తహీనత, నీరసంగా ఉండటము తల తిరగడము కడుపునొప్పి రాడము మొదలగు లక్షణాలు ఉండటం వలన విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాంశాలు సరైన అర్థం చేసుకోకపోవడం జరుగుతుంది కావున ఈ నులిపురుగుల నివారణ కోసం కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వము సంయుక్తముగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ ప్రోగ్రామ్ను నిర్వహిస్తారు ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల నివారణ కోసము ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్నం భోజనం తర్వాత మ్రింగించి నులిపురుగుల నివారణకు తోడ్పడుతారని అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు అందరూ కూడా విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతను గురించి పరిసరాల పరిశుభ్రత గురించి చేతులు శుభ్రత గురించి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ వివరించారు అనంతరము డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోళ్ళు మాత్రలు ప్రాముఖ్యతను గురించి వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికాణి ప్రమీలమ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు కాలేజ్ ప్రిన్సిపాల్ అందరు కూడా రెండు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల పిల్లలకు అందరి కూడా ఒకే రోజు ఒకేసారి ఈ మాత్రలు మింగించడం వలన నులిపురుగులు ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందకుండా కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రాజేష్ కుమార్ డాక్టర్ జె. వినయ్ కుమార్ డాక్టర్.సౌమ్య మండల విద్యాధికారిని డాక్టర్ ప్రమీల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు,




ఉపాధ్యాయులు, బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ టీ నర్సింహారెడ్డి, డిప్యూటీహెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్, శిరామయ్య మరియు ఆరోగ్య సిబ్బంది లక్ష్మీదేవి ఆశా కార్యకర్తలు విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ కాన్వెంట్ స్కూల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ.



**పాతపట్నం ఆగస్టు 12 ప్రజా జ్యోతి న్యూస్..** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న సెయింట్ ఆన్స్ కాన్వెంట్ స్కూల్లో 2700 మంది విద్యార్థిని, విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసారు ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల నివారించి రక్తహీనత నుంచి విద్యార్థులను కాపాడడానికి ఆల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వం అందజేస్తున్నదని నులిపురుగులతో శారీరక, మానసిక ఎదు గుదల మందగిస్తుందన్నారుఈ మాత్రలు 1-2 ఏళ్ల చిన్నారులకు సగం మాత్ర(200 మి.గ్రా), ఆపైన 14ఏళ్ళ పిల్లలందరికీ స్వయంగా స్కూల్ టీచర్లు దగ్గరుండి విద్యార్థుల చేత మింగించారు5 క్లాస్ విద్యార్థుల నుండి పదో క్లాస్ విద్యార్థులకు అందచేస్తూ ఆల్బెండజోల్ సురక్షితమైన మాత్ర. బాగా చప్పరించి, శుభ్రమైన తాగునీటితో మింగాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలోసిస్టర్ ప్రిన్లీ పాల్, సిస్టర్ జేసు ఆన్, సిస్టర్ శాంతి, క్లాస్ టీచర్లు పాల్గొన్నారుద

# సమస్యల పరిష్కారంకోసం పోరాటాలకు సిద్ధం కండి

నారాయణ స్వామి. సిఐటియు జిల్లా కార్యదర్శి

**ప్రజా జ్యోతి పత్తికొండ:** కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికుల సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నారాయణస్వామి జిల్లా నాయకులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఈశ్వర్ రెడ్డి భవన్ నందు సిఐటియు మూడవ మండల మహాసభలు జరిగాయి మండల మహాసభల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపై పనిభారం పెడుతూ పని గంటల సమయాన్ని పెంచడానికి అదేవిధంగా నిరుద్యోగ సమస్యలు రూపుమాపణలో ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకపోగా నిర్బంధంగా వ్యవహరిస్తుందని తెలిపారు. రాబోయే కాలంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు పిలుపులను జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు కన్వీనర్ గా ఎం. రవిచంద్ర కో- కన్వీనర్ గా గోపాల్, కోశాధికారిగా ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా నరసన్న, కార్య వర్గ సభ్యులుగా లక్ష్మి, అంజనమ్మ, శ్రీనివాసులు, రామాంజనేయులు, పావని, ఈశ్వరమ్మ, కమిటీ సభ్యులుగా ఉరుకుందు, సావిత్రిబాయి, శ్రీనివాసులు, మోహన్, దుగ్గెన్న, హుస్సేన్, నడిపి రంగన్న, నాగేంద్ర, సురేంద్ర, లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా మరో 10 మందిని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ నాయకులు దస్తగిరి సిద్దయ్య గౌడ్, రంగారెడ్డి, పిఎన్ఎం జిల్లా నాయకులు పెద్ద కాశన్న, రమేష్, మద్దికేర మండలం సిఐటియు నాయకులు రాముడు, డివైఎఫ్ఐ దుగ్గెన్న, జయప్రకాశ్ రెడ్డి, అల్లిపిర, పుచ్చకాయల మాడ రైతు సంఘం ఆదినారాయణ, కార్పెంటర్ యూనియన్ నాయకులు హుస్సేన్ సాహెబ్, కాశీనాథ,తదితరులు



పాల్గొన్నారు.

## పులివెందులలో ప్రజాస్వామ్యం ఖూనీ...

వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి...




**పాతపట్నం ఆగస్టు 12 ప్రజా జ్యోతి న్యూస్..** రాష్ట్రంలో పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలకు జరుగుతున్న ఉపఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు పాతపట్నం మాజి ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గ పరిధిలో వైకాపా నేతలందర్నీ హౌస్ అరెస్ట్ చేసి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి, పక్క జిల్లాల నుంచి వచ్చినవారితో టీడీపీ నేతలు దగ్గరుండి ఓట్లేయించారని ఆయన ఆరోపించారు. వైసిపి కార్యకర్తలు పోలీసులు కాళ్లు పట్టుకొని మా ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించండి బ్రతిమాలిన పోలీసులు పక్కకు నెట్టడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనని, అన్నారు అలాగే మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి ఒంటిమిట్టలో నేరుగా పోటీలో ఉన్న అభ్యర్థినే బెదిరించారని, పులివెందులలో దొంగఓట్లు వేస్తూ దొరికిన ఇతర ప్రాంతాలకు చెందిన టీడీపీ నాయకులు ఉన్నారన్నారు. రాష్ట్రంలో టీడీపీ అరాచకం రాజ్యమేలుతుందని చెప్పడానికి ఇదే పెద్ద ఉదాహరణ అన్నారు. టీడీపీ, పోలీసులు కలిసి వ్యూహాత్మకంగా కుట్ర చేశారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ అవినాష్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసి, ఆయన ఇంటిని ధ్వంసం చేశారని, మంగళవారం సాయంత్రం వరకూ అవినాష్ రెడ్డిని తిప్పాలనుకున్నా ప్రజలు తిరగబడటంతో ఎర్రగుంట్లలో వదిలిపెట్టారని రెడ్డి శాంతి ఆరోపించారు.

# సీతారాం ఏచూరి జీవితం యువతరానికి ఆదర్శప్రాయం

సిపిఎం నేత సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా నివాళులర్పించిన సిపిఎం నేతలు.

**బద్వేల్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి గారి 74 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం పట్టణ కార్యదర్శి కె. శ్రీను పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే విద్యార్థుల సమస్య పైన పోరాటాలు చేసిన నేతని, జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి నాయకునిగా అధ్యక్షునిగా ఎన్నికై ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటంలో ముందు భాగాన నిలిచారని, సిపిఎం సెంట్రల్ కమిటీ సభ్యునిగా, పోలిట్ బ్యూరో సభ్యులుగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రజా ఉద్యమాలకు నేతృత్వం వహించారని, భారతదేశంలో లౌకిక వాదాన్ని నిలబెట్టుకోవాలని గట్టిగా విశ్వసించి నిలబడిన మహా నేతని మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సలిపిన దీరోదాత్తుడని భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలను ప్రజాస్వామ్యాన్ని లౌకికత్వాన్ని పరిరక్షించడానికి సైదాంతిక పోరాటం సాగించారని దేశంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ లౌకిక శక్తులను కూడబెట్టడంలో విశేష కృషి సలిపారని గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేశంలో బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే సెక్యులర్ పార్టీలన్నిటినీ ఒక తాటిపైకి తీసుకువచ్చేందుకు కృషి చేశారని దేశంలో మతసామరస్యాన్ని నిలబెట్టేందుకు అవిరళ కృషి చేశారని దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు ఉద్యమ లక్ష్యాలను నేటి తరానికి అందించే కృషిలో సీతారాం పాత్ర అమోఘమని ఏచూరికి నివాళులు అర్పించడం అంటే ఆయన ఆశయ సాధనలో మరింత ప్రజా ఉద్యమాలు కార్మిక విద్యార్థి ఉద్యమాలు సంఘటితం చేయడమే మార్గమని భారతదేశంలోనీ పౌరుల ఓటు హక్కుని హరించే కుట్రతో కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ను దుర్వినియోగం చేయటం తగదని ఓట్ల తొలగింపు ప్రక్రియతో అధికారపక్ష




వ్యతిరేక ఓట్లన్నీ తొలగించే ప్రయత్నం చేయటం దుర్మార్గమని రాజ్యాంగ విలువలను లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను నిలబెట్టుకునేందుకు ప్రతి ఒక్కరు నడుం కట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పి.మోక్షమ్మ, ఎస్. రాయప్ప, ఎస్. కైరోన్ బీ,కె.శివ,కె.బాబు, కార్యదర్శులు బాలమ్మ, పి.సి. కొండయ్య, మస్తాన్ బీ, పార్టీ సభ్యులు వెంకటేశ్వర్లు, రత్తమ్మ, నాగార్జున,సుబ్బరాయుడు, హరి తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలి

అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతగా పూర్తి చేయాలి

అభివృద్ధి కార్యక్రమాలపై ఆకట్టుకునేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి, ఆగస్టు 12 ప్రజా జ్యోతి** ఈ నెల 15న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# శెట్టిపల్లి భూముల సమస్యకు త్వరలో పరిష్కారం..

జిల్లా కలెక్టర్ వెంటేశ్వర్ హామీ..
శెట్టిపల్లి భూముల డిజైనింగ్, మ్యాపింగ్ పూర్తి చేసాం.
తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

**ఆగస్ట్ 12 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శెట్టిపల్లి భూముల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ వెంకటేస్వర్ వెల్లడించారు. మంగళవారం తిరుపతి తుడా కార్యాలయంలో శెట్టిపల్లి భూముల సమస్యలపై తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి భూముల రైతులు, ఫ్లాట్స్ కొనుగోలుదారులు జిల్లా కలెక్టర్ ను, తుడా చైర్మన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. శెట్టిపల్లి భూముల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆదేశించారని కలెక్టర్ తెలియజేశారు. శెట్టిపల్లి భూములపై ఇప్పటివరకు 60కి పైగా కేసులు నమోదయున్నాయని అయినా కూడా ప్రజల ప్రయోజనం దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళుతున్నామని వివరించారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కూడా శెట్టిపల్లి భూముల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని గుర్తు చేశారు. వీలైనంత త్వరగా రైతులకు, ప్లాట్ కొనుగోలుదారులకు భూములను అప్పగించడం జరుగుతుందన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పరిష్కారం




కానీ శెట్టిపల్లి భూముల సమస్య తన మొదటి అజండగా తీసుకొని తాను తుడా ఛైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి గారితోను, జిల్లా ఇన్చార్జి మంత్రి గారి తో చర్చించి ఒక కొలిక్కి తీసుకువచ్చామని తెలియజేశారు. ఇప్పటికే భూములు మ్యాపింగ్, డిజైనింగ్ పూర్తి చేసామని కార్పొరేషన్ నుంచి తుడా కు ఈ శెట్టిపల్లి భూముల ఫైల్ బదిలీ అయిన వెంటనే ప్రభుత్వ అనుమతితో భూములను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## రామాపురంలోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

**రామాపురం ఆగస్టు 12 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన రామాపురంలోని డంపింగ్ యార్డ్ ను మంగళవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ పరిశీలించారు.ఈ సందర్భంగా డంపింగ్ యార్డులో చెత్త సేకరణ చేయాలని అలాగే డంపింగ్ యార్డ్ ను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక



సర్పంచ్.పంచాయతీ సెక్రెటరీలను ఆదేశించారు. చెత్త సేకరణ అన్నది రాష్ట్రవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నదని చుట్టుపక్కల ఉన్న పొడి.తడి.చెత్తలను వేరుగా చేయించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాల్లో సేకరించిన చెత్తను తప్పకుండా డంపింగ్ యార్డ్ కు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని స్థానిక పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.అనంతరం మండలంలోని పక్కా ఇండ్లను పలచోట్ల పరిశీలించారు. అనంతరం నల్లగుట్టపల్లి గ్రామంలోని హౌసింగ్ కాలనీనీ ఆయన పరిశీలించారు. మండలంలో పూర్తికాని గృహాలను వెంటనే పూర్తి చేయాలని మండల హౌసింగ్ ఏఈ కి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి మండల అభివృద్ధి అధికారి జాషువా హౌసింగ్ ఏఈ. కెఎన్ఎమ్ ప్రసాద్ స్థానిక పంచాయతీ కార్యదర్శి డిప్యూటీ తాసిల్దార్ కృపావతి. ఆర్ ఐ సమ్మద్ ఖాన్ వీఆర్వో రాధిక. ఏపీవో పెంచలయ్య ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి చిరునామ కూటమి ప్రభుత్వం : పాలకొల్లు డీసీ చైర్మన్

సీసీ రహదారికి నిర్మాణ పనులకు పాలకొల్లు డీసీ చైర్మన్ రామభద్రరాజు శంకుస్థాపన

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు, ఆగస్టు -12:** రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వమని పాలకొల్లు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పెన్మెత్స రామభద్రరాజు అన్నారు. మండలంలోని పెనుమదం గ్రామంలో రూ. 7 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రహదారి పనులు ప్రారంభానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులను నిర్లక్ష్య పెట్టింది అన్నారు. దీంతో ఐదేళ్ల పాలల్లో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తానేటి బాబురావు, నీటి సంఘం అధ్యక్షుడు



దేవరపు దొరబాబు, సొసైటీ అధ్యక్షుడు కదలి ఆంజనేయులు, ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్, నాయకులు నూటికుర్తి శ్యాంబాబు, బొంతు నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మండల కమిటీ ఎన్నిక వాయిదా పడడంతో నిరాశలో కార్యకర్తలు. నాయకులు

**అనంతగిరి మండల ఆగస్టు 12. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** తెలుగుదేశం పార్టీకి కంచుకోట అనంతగిరి మండలం . అలాంటి కంచుకోటలో తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలు అంతంతమాత్రంగా ఉండటం. మండల నాయకులకు పార్టీపరమైన పదవులు నేటికీ లేకపోవడం. జరగవలసిన మండల కమిటీ ఎన్నికలు వాయిదా పడడంతో కార్యకర్తలు.నాయకులు నిరాశలో ఉన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం పరిధిలో 24. గ్రామపంచాయతీలు ఉండగా అందులో సుమారు45.వేల మంది ఓటర్స్ ఉన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికలు మొదలుకొని ఎమ్మెల్యే ఎన్నికల వరకు ఎక్కువ శాతం ఓట్లు తెలుగుదేశం పార్టీకే దక్కుతాయి. అటువంటి ఓట్లు శాతం ఉన్న మండలానికి సరైన పార్టీ నాయకుడు లేకపోవడంతో నాయకులు. కార్యకర్తలు.అభిమానులు పార్టీ ఓట్లఅభిమానులు తీవ్ర నిరాశతో ఉన్నారు. మండల నాయకత్వం లేకపోతే పార్టీ కార్యక్రమాలకు. పార్టీ సమావేశాలకు ఏ విధంగా ముందుకు వెళ్తామని నాయకులు. కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయినప్పటికీ మండల పార్టీ నాయకత్వం బాధ్యతలు ఇంతవరకు ఎవరికి అప్పగించకపోవడం. పార్టీ ఎన్నికలు నిర్వహించకపోవడం చాలా విచారకరమని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రూపు రాజకీయాలు నడుస్తున్నప్పటికీ అధిష్టానం స్పందించి పార్టీ పరమైన చర్యలు చేపట్టి మండల ఎన్నికల కమిటీ ఏర్పాటు చేయకపోతే మునుముందుకు పార్టీ కార్యకలాపాలు స్తంభించి పో వడమే కాకుండా నాయకత్వలోపం ఏర్పడుతుందని పార్టీ నాయకులు గుర్తు చేశారు. పార్టీ పరంగా హోదాలు లేకపోవడం వల్ల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లలేకపోతున్నామని. సమస్యలను తీసుకెళ్లిన అధికారులు స్పందించడం లేదని నిరాశ చెందుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొనాలని పార్టీ అధిష్టానం చెబుతున్న కార్యక్రమాల్లో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. కార్యకర్తలు అభిమానులు.నాయకుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ నాయకులు పార్టీ పరమైన చర్యలు తీసుకొని మండల కమిటీని ఏర్పాటు చేయకపోతే రాబోయే పంచాయతీ ఎన్నికలలో తీవ్రమైన నష్టం తెలుగుదేశం పార్టీకి ఏర్పడుతుందని పార్టీ శ్రేణులుచెప్పున్నారు.

# ఒకటో నెంబర్ ప్లాట్ ఫాంను శాశ్వతంగా వినియోగించాలి

**– విశ్రాంత ఉద్యోగుల సంఘం పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్ :** స్థానిక రైల్వే స్టేషన్ లో ప్రస్తుతం వినియోగిస్తున్న ఒకటోనెంబరు ప్లాట్ ఫామ్ ను శాశ్వతంగా గా కొనసాగించాలని స్థానిక రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు మంగళవారం స్టేషన్ సూపరింటెండెంట్ కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. తాము సమర్పించిన ఈ మెమోరాండాన్ని విశాఖపట్నం డివిజినల్ మేనేజర్ కు తగు చర్యల కోసం పంపాలని కోరారు.వృద్ధులు, దివ్యాంగులు, చిన్న పిల్లల తల్లులకు సౌకర్యవంతంగా ఉంటుందని అభ్యర్థించారు. విశాఖపట్నం వైపువెళ్ళే పాసింజర్లు, ఎక్స్ప్రెస్ ట్రైన్స్ ఒకటో నెంబరు ప్లాట్ఫారంపై నిలిపినచో సీనియర్ సిటిజన్లకు చిన్నపిల్లలతో ఉండే తల్లులు, దివ్యాంగులకు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.అంచేత ఒకటోనంబరు ప్లాట్ ఫాంపై మాత్రమే విశాఖపట్నం వైపు వెళ్లే ప్యాసింజర్ ,ఎక్స్ప్రెస్ ట్రెయిన్లను ఉపయోగించవలసిందిగా ప్రాతినిధ్యం జరిపారు. అలాగే విశాఖపట్నం వైపు వెళ్లే పలు ఎక్స్ప్రెస్లు పాసింజర్లు అన్నీ మధ్యాహ్నం దాదాపు ఒకే సమయంలో వెళుతున్నందున ప్రయాణికులకు ఇబ్బందిగా ఉన్న విషయాన్ని వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. బ్రహ్మపుర ఎక్స్ప్రెస్ ఉదయం 7 గంటలకు బయలుదేరి పొందూరు 9 గంటలకు చేరిన పొందూరు పరిసర ప్రాంతాల వారందరికీ కూడా చాలా అనువుగా ఉంటుందని కావున ఆ విధంగా ఎక్స్ప్రెస్ రైలు షెడ్యూల్ చేయవలసిందిగా కోరారు.రైల్వే అధికారులకు ప్రాతినిధ్యం జరిపిన వారిలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు నాళం పైడిరాజు ,పి.ఎస్ .ప్రకాశరావు, బలివాడ గోవిందరావు ,పి.దివాకర్ పాత్రో ,ఎ.విజయకుమార్, బి.జనార్ధనరావు తదితరులున్నారు.



# కార్మికుల సంక్షేమం అధికారుల బాధ్యత






**బాపట్ల కలెక్టర్**
**పరిశ్రమల్లో 8 గంటల పని సమయాల అమలు, వారానికి ఒక సెలవు తప్పనిసరి చేయాలి**
**శ్రమ కార్డులు, ఆన్లైన్ వేతన చెల్లింపులపై కలెక్టర్ ఆదేశాలు**

**బాపట్ల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కార్మికుల సంక్షేమం, వారి హక్కుల సంరక్షణ అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు . పరిశ్రమలలో ప్రమాదాల నివారణ, సంక్షేమ పథకాల అమలు, కార్మికుల పిఎఫ్,ఈఎస్ఐ రిజిస్ట్రేషన్, వారానికి ఒక సెలవు, 8 గంటల పని సమయాల అమలు వంటి అంశాలపై అధికారులు కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. శ్రమ కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఆన్లైన్ వేతన చెల్లింపులు తప్పనిసరి చేయాలని చెప్పారు. పరిశ్రమల వద్ద ప్రతి 15 రోజులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆక్వా, అనుబంధ పరిశ్రమల వల్ల కలిగే కాలుష్యంపై కాలుష్య నియంత్రణ మండలి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ముఠా నాయకుల ద్వారా కార్మికుల్లో అవగాహన పెంపు, రాష్ట్ర ఎంప్లాయ్మెంట్ పోర్టల్లో అందరి నమోదు పూర్తి చేయాలని తెలిపారు. పరిశ్రమల యజమానులు కూడా సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి, వాటి అమలులో చురుకుగా వ్యవహరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ చీఫ్ త్రినాథ్, డిప్యూటీ కమిషనర్ గాయత్రిదేవి, సహాయ కార్మిక శాఖ కమిషనర్ వెంకట శివప్రసాద్, సహాయ కార్మిక శాఖ అధికారి వి.సాయిజ్యోతి, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ రామకృష్ణ, తదితర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నంలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి వేడుక..

**పాతపట్నం ఆగస్టు 12 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం గ్రంథాలయ శాఖలో గ్రంథాలయ పితామహులు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అధికారిని డి సాయమ్మ అధ్యక్షతన రామరాజు మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్నపిల్లల వైద్యులు సి.హెచ్.సి.సూపరిండెంట్ డాక్టర్ జి. వేణుగోపాల్, విశ్రాంత మండల అభివృద్ధి అధికారి సలాన చిరంజీవులు పాల్గొనగా, విశిష్ట అతిథులుగా విశ్రాంత గ్రంథాలయ అధికారి కాలరాజు ,రాష్ట్రపతి అవార్డు గ్రహీత పారసెల్లి. రామరాజు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ వేణుగోపాల్ విశ్రాంత ఉపాధ్యాయులు రామరాజు ఎస్సార్ రంగనాథన్ చిత్రపటమునకు పూలమాలంకరణ గావించారు.అనంతరం శాఖా గ్రంథాలయ ఆవరణలో రామరాజు చారిటబుల్ ట్రస్ట్ వారు ఏర్పాటుచేసిన ఎస్సార్ రంగనాథన్ విగ్రహానికి విశ్రాంతి ఎంపీడీవో సలాన చిరంజీవులు,గ్రంథాలయ అధికారిని డి.సాయమ్మ, విశ్రాంత గ్రంథాలయ అధికారి కాళ్ళ రాజు పూలమాలలు వేసి నివాళు లర్పించారు,ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ అధికారిని ముఖ్యఅతిథిగా విచ్చేసిన అతిధులు విశ్రాంత ఉత్తమ గ్రంథాలయ అధికారిని కాలరాజు ను సాలువతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.. ఈ సందర్భంగా విశ్రాంత గ్రంథాలయ అధికారి కాళ్ళ రాజు మాట్లాడుతూ ఎస్సార్ రంగనాథన్ చేసిన సేవలు గురించి మాట్లాడుతూ గ్రంథాలయ శాస్త్ర పితామహులుగా గ్రంథాలయ ఉద్యమంలో చేసిన సేవలు, గ్రంథాలయం అభివృద్ధి గురించి పంచ సూత్రాల గురించి కోలన్ క్లాసిఫికేషన్ గురించి తెలియజేశారు.. గ్రంథాల అధికారులు డి.సాయమ్మ మాట్లాడుతూ ఈ గ్రంథాలయంలో అనేక పోటీలకు అవసరమైన పుస్తకాలు ఉన్నవని వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠకులు దుర్గారావు, నవీన్, వెంకట్ ,చలపతి, చిరంజీవి, పాల్గొన్నారు.





# టిడిపి కార్యకర్తలకు పూర్తి బాధ్యత తెలుగుదేశం పార్టీదే:

**రాష్ట్ర మంత్రి నిమ్మల**
**మంత్రి రామానాయుడు పార్టీ కార్యకర్త ప్రమాద బీమా సొమ్ము రూ.5 లక్షలు అందజేత**

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, ఆగస్టు-12 :** టిడిపి ప్రతి కార్యకర్త పూర్తి బాధ్యత తెలుగుదేశం పార్టీ దేనని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పోడూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కుంచర్లపాటి సోమరాజు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ 5 లక్షల ప్రమాద బీమా సొమ్మును మృతుని కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం కింద రెండేళ్లకు వంద రూపాయలు చెల్లిస్తే ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తిని తీసుకు రాలేకపోయినా అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. భారతదేశంలో ఏ పార్టీ సభ్యత్వానికి ప్రమాద బీమా సౌకర్యం లేదని, టిడిపి కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకువచ్చారంటూ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పోడూరు మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## బాధితురాలి న్యాయం కోసం కఠిన చర్యలు చీరాల డి.ఎస్.పి. హామీ



**చీరాల డి.ఎస్.పి.కు దివ్యాంగుల నాయకుల చల్లారామయ్య ధన్యవాదాలు**

**బాపట్ల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా చీరాల, దివ్యాంగురాలు పొదిలి దేవికపై జరిగిన దాడి ఘటనలో తక్షణ స్పందనతో చట్టపరమైన చర్యలు ప్రారంభించిన చీరాల డి.ఎస్.పి. మహ్మద్ మొయిన్కి దివ్యాంగుల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం, బాపట్ల జిల్లా వైసిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య, సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల చిట్టీ బాబు, రజక సంఘం జిల్లా అధ్యక్షులు పేరాల జనార్ధన్ తదితరులు కలిసి డి.ఎస్.పి.కి వినతిపత్రం అందజేశారు. చల్లా రామయ్య మాట్లాడుతూ,దేవికపై దాడి చేసిన యార్లగడ్డ శ్రీకృష్ణ, అతని భార్యపై 2016 దివ్యాంగుల హక్కుల చట్టం సెక్షన్ 92 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. దీనికి డి.ఎస్.పి. వెంటనే స్పందించి కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుల చట్టాన్ని కచ్చితంగా అమలు చేసినందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల తరపున డి.ఎస్.పి.కి ధన్యవాదాలు తెలుపుతున్నాం అని రామయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో యు. అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నియంత్రణతోనే సంపూర్ణ ఆరోగ్యం:

**స్టేట్ నోడల్ అధికారి భార్గవి**
**విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ**
**కార్యక్రమాన్ని పరిశీలించిన స్టేట్ నోడల్ అధికారి భార్గవి**



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పాలకొల్లు, ఆగస్టు-12:** నులిపురుగుల నియంత్రణతోనే సంపూర్ణ ఆరోగ్యం మార్గమని వైద్య ఆరోగ్యశాఖ స్టేట్ మోడల్ అధికారిణి భార్గవి అన్నారు.పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూలు. ప్రాథమిక పాఠశాలలో. అంగన్వాడీ కేంద్రాలు.ప్రైవేట్ స్కూళ్లలో ఉన్న ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల వారికి ఆల్బెండజాల్ మాత్రలు వేయుట జరిగిందని. ప్రస్తుతం 97% పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్ధకట్ల హైస్కూల్ నందు జరుగు కార్యక్రమాన్ని రాష్ట్ర నోడల్ అధికారి. రాష్ట్ర మైక్రోబయాలజిస్ట్. భార్గవి. జిల్లా డిపిఎంఓ డాక్టర్ సిహెచ్. ధనలక్ష్మి పరిశీలించారు. విద్యార్థులను నేరుగా మాత్రలు వేసుకునుటవలన ప్రయోజనాలు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా మాత్రలు మింగిన తర్వాత వచ్చిన ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చి మాత్రలు వేసుకొని వారికి తదుపరి 20వ తేదీన వేయుట జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్. సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వర రావు. ప్రధానోపాధ్యాయులు జి. జనార్ధన్ రావు. డిఎన్ వి సత్యనారాయణ. ఏ ఎన్ ఎం లు ఎం ఎల్ హెచ్ పి లు హెల్త్ అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యండపల్లి వారి వివాహ రిసెప్షన్ లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డిగారు



**రామాపురం ఆగస్టు 12 ప్రజా జ్యోతి** రామాపురం మండలంలోని చిట్లూరు గ్రామం లో వైఎస్ఆర్సిపి కార్యకర్త యండపల్లి నవీన్ కుమార్ వెడ్స్ లక్ష్మీరజని వివాహ రిషిప్షన్ కు హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్టేట్ వింగ్ జనరల్ సెక్రెటరీ సురం వెంకటసుబ్బారెడ్డి, రాచపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ హరనాథ రెడ్డి, వైఎస్ఆర్సిపి పంచాయతీ వింగ్ సెక్రటరీ ప్రవీణ్ రెడ్డి, మరుపురి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ సగినాల శివశంకర్, మజ్జిగ పాల్ రెడ్డి, యండపల్లి పవన్ చిట్లూరు నాగార్జున, పోశాల గంగాధర్, వైఎస్సార్సీపీ చిట్లూరు యువనాయకుడు రామచంద్రపు వెంకటశివ తదితరులు పాల్గొన్నారు.

## 7 కేజీల గంజాయితో తమిళనాడుకు చెందిన వ్యక్తి అరెస్ట్



**కొత్తూరు ఆగస్టు 12 ప్రజా జ్యోతి న్యూస్..** కొత్తూరు మండలంలోని అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం మాతల గ్రామంలో అక్రమంగా ఒడిస్సా రాష్ట్రంలోని గుణుపూర్ నుంచి చెన్నైకి గంజాయి తరలిస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన మహాలింగం సూర్యం అనే వ్యక్తిని అదుపులోకు తీసుకున్న పోలీసులు. అతని వద్ద నుంచి 7 కేజీల గంజాయిను స్వాదీనం చేసుకున్న పోలీసులు.ఈ సందర్భంగా టెక్కలి డీఎస్పీ దాసరి లక్ష్మణ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ముద్దాయి మహాలింగం సూర్యంను అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు. అలాగే యువత చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని, లేకపోతే వీటి వలన పలు అనర్ధాలు కలుగుతాయని, అలాగే ఎవరైనా అక్రమంగా గంజాయి, మాదక ద్రవ్యాలు తలిస్తున్నారని అనుమానం కలిగితే మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎంతో చాకచక్యంగా ముద్దాయిని పట్టుకున్న కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్, ఎస్సై అమీర్ అలి, మరియు పోలీసులకు సిబ్బందికు అభినందనలు తెలిపిన సిఐ.

# అన్నదాతకు అండగా కూటమి పాలన:





**ఎమ్మెల్యే మామిడి గోవిందరావు.. పాతపట్నంలో 500 ట్రాక్టర్లు, మరియు ఎడ్ల బండ్లతో భారీ ర్యాలీ...**

**పాతపట్నం ఆగస్టు 12 ప్రజా జ్యోతి న్యూస్** అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది.సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన కొనసాగుతోందని పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సుమారు 500 ట్రాక్టర్లతో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం నుండి మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ఈ ర్యాలీలో రైతులు 'చంద్రన్నా.. సుఖీభవ' అంటూ హోరెత్తించారు. ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా రూ.7వేలు చొప్పున జమ చేసిన సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 'వైసీపీ పాలనలో రైతులు అడుగుడునా దగా పడ్డారు. అన్నదాతకు ఇచ్చిన మాట మేరకు సీఎం చంద్రబాబు నాయుడు ధాన్యం కొనుగోలు సమయంలో 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. వరి, అరటి, మామిడి, మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తామ'ని తెలిపారు. కార్యక్రమంలో ఐదు మండలాల పిఎసిఎస్ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఐదు మండలాల అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో రాజ్యాంగాన్ని సంరక్షించుకుందాం

**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని సీపీఎం పట్టణ కమిటీ అధ్వర్యంలో కామ్రేడ్ హంపి రెడ్డి భవనం నందు స్వాతంత్రోద్యమము కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై బహిరంగ అధ్యయన వేదికను నిర్వహించారు. ముఖ్య వక్తగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఓనల్లప్ప హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో అనేక శక్తులు ఉద్యమిచ్చాయి. కులము,మతము,ప్రాంతము, భాష తేడాలు లేకుండా బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని పారదోలేట ట్లు ఉద్యమాన్ని నిర్వహించా రు.భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ 1920లో ఏర్పడినప్పటి నుండి బ్రిటిష్ ప్రభుత్వం అనేక నిర్బంధాలను పెట్టినప్పటికీ వాటిని ఎదుర్కొని నిలబడి సామ్రాజ్యవాదానికి వ్యతి రేకంగా పెట్టుబడుదారి పాలక వర్గాలు,భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమా లను నిర్వహించారు. 1921 లోనే దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని మొట్టమొదట పిలుపునిచ్చిం ది కమ్యూనిస్టు పార్టీ. కార్మిక, రైతాంగ,విద్యార్థి, అభ్యుదయ వాదులు,కళాకారులు, రచయితలు అనేక శక్తులు స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు.కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించినప్ప టికీ, దేశ ప్రజలను చైతన్యం చేస్తూ ఉద్యమాలు నిర్వహించారు.దేశానికి స్వాతంత్రం అంటే బ్రిటీష్ ప్రభుత్వం నుంచి అధికారాన్ని బదిలీ చేయడం కాదు సంపూ ర్ణ స్వాతంత్రం కావాలి. సామ్రా జ్యవాదం నశించాలి,కుల వివక్షత,అంటరానితనం, దోపిడీ వ్యవస్థ పోవాలి, దున్నే వాడికి భూమి కావాలి అసమానతలు లేని రాజ్యం కావాలనే




పోరాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం తన అవకాశవాద విధానంతో విభజించు పాలించు అనే సూత్రాన్ని దేశంలో మత ఉన్మాదాన్ని పెంచడానికి మతోన్మాద శక్తులకి సహకరి స్తూ తమ అధికారానికి ఆటంకం లేకుండా చేసుకునే ప్రయత్నం చేసింది.స్వాతంత్ర ఉద్యమంలో లేని ఆర్ఎస్ఎస్ ఈరోజు దేశాన్ని పాలిస్తూ మత రాజ్యాంగ చేయాలని రాజ్యాం గాన్ని సైతం నిర్వీర్యం చేస్తూ ప్రజాతంత్ర హక్కులు లేకుండా అణచివేస్తున్నది. పెట్టుబడి దారి వ్యవస్థ వల్ల ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేసి ప్రైవేట్ శక్తులకు అప్ప చెప్పడం వల్ల నిరుద్యోగము, ఆకలి చావులు,ఆత్మహత్య లు,అత్యాచారాలు దోపిడీ పెద్ద ఎత్తున చేస్తూ కార్పొరేట్ శక్తులు మొత్తం దేశ సంపదను కొల్లగొడుతున్నాయి. ఈ పరిస్థితులలో మతోన్మాద ప్రమాదం మరింతగా ముందు కు వస్తున్నది. మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్పొరేట్ వ్యక్తులకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను నిర్వహించడం రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవడం రక్షణ కర్తవ్యం గా ముందుకొస్తున్నది.అందుకు కమ్యూనిస్టులు ప్రజాతంత్ర వాదులు అభ్యుదయవాదులు సామాజిక శక్తులు అన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు, జగ్గలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహించి బదిలీపై ఎర్రగుంట్ల కు వెళుతున్న శ్రీ యస్. విశ్వనాథ రెడ్డి గారికి ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించిన రాయచోటి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది

**ఒక సంవత్సర కాలం పాటు విధి నిర్వహణలో నాకు సహరించిన రాయచోటి ప్రజలకు తోటి సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు**

**రాయచోటి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న సందర్భంగా ప్రజలకు తోటి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ యస్.విశ్వనాథ రెడ్డి గారు**

**రాయచోటి ఆగస్టు 12 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఏడాది కాలం పాటు విశేష్ సేవలందించి బదిలీపై ఎర్రగుంట్ల యుపిఎస్ పోలీస్ స్టేషన్ కు వెళుతున్న శ్రీ యస్. విశ్వనాథ రెడ్డి గారికి రాయచోటి పట్టణం చిత్తూరు రోడ్డులోని రాయచోటి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఫయాజ్ కళ్యాణ మండపంలో తోటి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏడాది కాలం పాటు విధి నిర్వహణలో నాకు సహకరించిన రాయచోటి ప్రజలకు తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ పోలీస్ అంటేనే ప్రజలను క్రమశిక్షణలో పెట్టే విధి ఈ క్రమంలో కొంతమందితో కఠినంగా వ్యవహరించాలి తప్పదు కొన్ని కొన్ని సార్లు చట్ట ప్రకారం నిబంధనలు అమలు చేయాలంటే కఠినంగా వ్యవహరించాల్సిక తప్పదు ముఖ్యంగా ట్రాఫిక్ అంటేనే నియమ నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధిస్తూ నియమాలను పాటించలేక చేయడమే మా వృత్తి అని ఈ క్రమంలో చాలామందితో కఠినంగా వ్యవహరించాల్సి వచ్చి ఉండొచ్చు అందులో అన్యధా భావించవద్దని కేవలం ప్రజల సేవ కోసమే ప్రజల సౌకర్యార్థమే మేము ఏమి చేసినా అది తప్పుగా భావించకుండా మీ హృదయాల్లో గుర్తు పెట్టుకుని మమ్మల్ని ఆదర అభిమానాలతో ఆదరించినందుకు ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు మీ ఆశీస్సులు ఆదిరభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటూ



మరొక్కసారి రాయచోటి ప్రజలకు మరియు నా తోటి సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వసుధ ఫౌండేషన్ సేవలు అందరికీ ఆదర్శం :

**గాంధీ భగవాన్ రాజు, సూరిబాబు**

**ఆరుగురు బాధితులకు రూ. 70 వేలు సాయం**

**ప్రజా జ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ) న్యూస్, పాలకొల్లు, ఆగస్టు - 12 :** వసుధ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని, వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు ఆర్థిక సాయం అందరికీ ఆదర్శం అని పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, పాలకొల్లు క్షత్రియ పరిషత్ అధ్యక్షులు చేకూరి సూరిబాబు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద వృద్ధులకు 6గురికి వసుధ ఫౌండేషన్ ద్వారా మంగళవారం పాలకొల్లులో సుమారుగా రూ.70,000 ఆర్థిక సాయంను కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షులు గాంధీభగవాన్ రాజు, క్షత్రియ పరిషత్ అధ్యక్షులు సూరిబాబు చేతుల మీదుగా అందజేశారు. ఆర్థిక సాయం అందుకున్న బాధితుల్లో కొంతమందికి కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ తరపున అధ్యక్షులు గాంధీభగవాన్ రాజు రూ.20వేల అధిక సాయంను అదనంగా అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ భగవాన్ రాజు, సూరిబాబు మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ ద్వారా సంస్థ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు గత ఎన్నో ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద వృద్ధులకు, పేద విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించడం మానవసేవయే -మాధవ సేవ అన్న నానుడి కి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. పాలకొల్లు, నర్సాపురం పరిసర ప్రాంతాల్లో వసుధ ఫౌండేషన్ ద్వారా అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం అందించడంలో వసుధ ఫౌండేషన్



కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు కృషి ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు.ప్రభుత్వ హైస్కూల్లో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన బుద్ధరాజు 70 ఏళ్ల వయసు పైబడినప్పటికీ ఎంతో బాధ్యతగా అనేక గ్రామాలు తిరుగుతూ పేదరికంతో వైద్య ఖర్చులకోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వృద్ధులను గుర్తించి వారి వివరాలను వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజుకు అందిస్తున్నారన్నారు. రానున్న కాలంలో వసుధ ఫౌండేషన్ ద్వారా పేద వృద్ధులకు, అనారోగ్య బాధితులకు ఆర్థికంగా చేయూతను అందించే కార్యక్రమాలు జరిపేందుకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజుకు, కన్వీనర్ బుద్ధ రాజుకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లుకు చెందిన మజ్జి సత్యవతికి రూ. 10వేలు, శేషమ్మ చెరువు గ్రామానికి చెందిన కొయ్యే కిషోర్ కు రూ. 10వేలు, వద్దిపర్రు గ్రామానికి చెందిన గూడూరి రాంబాబుకి రూ.10వేలు, దర్భరేవు గ్రామానికి చెందిన పెనుమత్స పద్మరాజుకు రూ.20వేలు, కోమటి తిప్ప గ్రామానికి చెందిన తిరుమాని ప్రకాశరావుకు రూ.10 వేలు, దొడ్డిపట్ల గ్రామానికి చెందిన కడిమి శ్రీరాములుకు రూ.10 వేలు చొప్పున వసుధ ఫౌండేషన్ అందించిన ఆర్థిక సాయంను గాంధీ భగవాన్ రాజు, సూరిబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు, చెరుకూరి సత్యనారాయణ రాజు, కలిదిండి వెంకటపతి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా తాళ్లపూడి మెయిన్ రోడ్డు పట్టించుకోని అధికారులు




**తాళ్లపూడి,ఆగస్టు12, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్ల పూడి ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా మారింది. ఆర్ అండ్ బి అధికారులు గాని పంచాయతీ సిబ్బంది గాని పట్టించుకోక పోవడంతో వాహనదారులు అనేక ఇబ్బం దులు పడుతు న్నారు. ప్రధా నంగా రోడ్డు ఇరు వైపులా నీరు వెళ్లే మార్గం లేక ప్రధాన రహ దారిలోనే నీరు నిలిచి పోవడం తో వాహనదారులు అనేక అవస్థలుపడుతున్నారు. వర్షం వచ్చినప్పుడల్లా వాహన దారులకు ఈ దారిలో నరక ప్రయాణం తప్పదు. ఈ ప్రయా ణంలో అనేక మంది ప్రమాదా లకు కూడా గురయ్యారు. పంచాయితీ సిబ్బంది నీరును తొలగించే ఏర్పాట్లు చేయకపో వడం పై స్థానిక ప్రజలు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. సంబం ధిత అధికారులు స్పందించి నీరు పోయే మార్గాన్ని చూడాల ని ప్రజలు కోరుతున్నారు

## రామాపురం మండలం నల్లగుట్ట పల్లి లోని హౌసింగ్ లేఅవుట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రామాపురం, ఆగస్టు 12 ప్రజా జ్యోతి** రామాపురం మండలం నల్లగుట్ట పల్లి లోని హౌసింగ్ లేఔట్ ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హౌసింగ్ లేఅవుట్ పై సమీక్షిస్తూ లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, అవసరమైన సహాయాన్ని ఇళ్లను కట్టుకునే వారికి అందించాలని అధికారులను ఆదేశించారు.



## పెద్దమండెం, తంబళ్లపల్లి తాసిల్దార్ల కార్యాలయాలను, ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 12 ప్రజా జ్యోతి** మదనపల్లె కలెక్టర్ చల్లా కళ్యాణి పెద్దమండెం మరియు తంబళ్లపల్లి మండలాల తాసిల్దార్ కార్యాలయాలను మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సంబంధిత మండలాల తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు ఇతర రెవెన్యూ సిబ్బందితో రెవెన్యూ మరియు ఇతర అంశాలపై సమీక్షించి తగు సూచనలు చేశారు.అనంతరం పెద్దమండెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వివిధ రిజిస్టర్లను, అందుబాటులో ఉన్న మందులను తనిఖీ చేసి అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు చేశారు. పెద్దమండెం లోని ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి వివిధ అంశాలపై పాఠశాల సిబ్బందికి తగు సూచనలు చేశారు

## అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాయచోటి ఆగస్టు 12 ప్రజా జ్యోతి** 12.08.2025 నుండి 17.08.2025 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వారి హెచ్చరికతో అన్నమయ్య జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కరెంటు స్తంభాలు గాని పడిపోయిన విద్యుత్ తీగలను ఎవరు తాకరాదని తెలియజేశారు. అన్నమయ్య జిల్లా పరిధిలో విద్యుత్ స్తంభాలు గాని మరియు తీగలు గాని పడిపోయిన సందర్భంలో మీరు మా కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్ 9440817449 కు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నాను.పర్యవేక్షణ అధికారి విద్యుత్ శాఖ అన్నమయ్య జిల్లా



## రామాపురం మండలంలో పప్పు ధాన్యాల సాగు పొలం పిలుస్తోంది కార్యక్రమం



**రామాపురం ఆగస్టు 12 ప్రజా జ్యోతి** రామాపురం మండలం హసనాపురం పంచాయతీ కొండవాండ్లపల్లి గ్రామంలో రైతు నాగేంద్ర రెడ్డికి 10 ఎకరాలలో పప్పు ధాన్యాల సాగు చేయించడం జరిగిందిముఖ్యంగా కంది ప్రధాన పంట చేసుకొని వీటితో పాటు 5 ప్రధాన పంటలు వేయడం జరిగింది అనప అలసంద పెసర్లు ఉద్దులు, ఆముదం వేయడం జరిగింది.జీవవైవిధ్యాపంటలు 5 శాతం వేయడం జరిగింది. బడ్డార్ క్రాప్ గా జొన్న, మొక్కజొన్న, సజ్జలు వేయడం జరిగింది. మాస్టర్ ట్రైనర్ మధుకర్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం చేపట్టడం జరిగింది. రైతులు ప్రతి ఒక్కరు వర్షాదారం క్రింద పంటలు వేసుకొంటే ఖర్చు తగ్గుతుంది. ఆదాయం వస్తుంది. అదేవిదంగా ఆరోగ్యం కాపాడు కోవచ్చు అని తెలిపారు.ఏ ఓ నాగమణి గారు మాట్లాడుతూ ఏవిధనం వల్ల భూమిని 365 రోజులు కప్పి ఉంచుతుంది. వానపాములు, సూక్ష్మ జీవులు అభిరుద్ధి చెందుతాయని, రైతులు కు ఆదాయం వస్తుంది అని తెలిపారు.ఎన్ యఫ్ ఏ యశోద గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఏవిదంగా విభిన్న పంటలు వేసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని తెలిపారు.ఈకార్యక్రమంలో సి ఆర్ పి లు వెంకటరామిరెడ్డి, సుధాకర్, కదిరిన్నిషా, రెడ్డెమ్మ, హరి, మోడల్ మేకర్ సదాశివారెడ్డి, మార్కెటింగ్ ఎం టీ రవీంద్ర గౌడ్, ఐ సి ఆర్ పి లు, %ఝుఝు, ఝష్ఝు% లు రైతులు పాల్గొన్నారు.

# భాస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, రాయచోటీలో నూతన విద్యార్థులకు ప్రత్యేక యోగా కార్యక్రమం

కొత్త సిద్ధాంతం, కొత్త ప్రయాణం

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 12 ప్రజా జ్యోతి** ఇంజినీరింగ్ విద్యార్థుల జీవితం సవాళ్లతో, ఒత్తిళ్లతో కూడుకున్నది. ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఆరోగ్యకరమైన మనస్సు మరియు శరీరం అత్యవసరం. ఈ దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ, భాస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ రాయచోటీ లోని నూతన బి.టెక్ (మొదటి సంవత్సర) విద్యార్థులకు నేడు (ఆగస్టు 12, 2025, మంగళవారం) ఒక ప్రత్యేక యోగా మరియు ధ్యాన కార్యక్రమం నిర్వహించబడింది. ఇది ఫ్రెషర్స్ ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా సజ్జయైంది.ఈ ప్రత్యేక యోగా క్లాస్ ను ఒక నిపుణ యోగా ప్రశిక్షకుడు కొత్త సుదర్శన్ నిర్వహించారు. ఆయన విద్యార్థులకు యోగా యొక్క ప్రాధాన్యతను, ఇంజినీరింగ్ విద్యార్థులకు దాని ప్రత్యేక ప్రయోజనాలను వివరించారు. క్లాస్ లో విద్యార్థులు అనేక ముఖ్యమైన యోగాసనాలు, ప్రాణాయామ పద్ధతులు



నేర్చుకున్నారు. ఈ ఆసనాలు మరియు శ్వాస క్రియలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరిచేలాగే, మనస్సుకు శాంతిని, ఏకాగ్రతను కలిగిస్తాయి. శారీరక వ్యాయామాలతో పాటు, శాంతమైన ధ్యాన సెషన్ కూడా జరిగింది. ఈ ధ్యానం విద్యార్థులకు మనస్సులోని అశాంతిని, ఒత్తిడిని తగ్గించి, అంతర్గత శాంతిని పెంపొందించడానికి సహాయపడింది. ఈ కార్యక్రమం నూతన విద్యార్థులకు సుస్వాగతం పలకడానికి



(ఓరియంటేషన్) మరియు వారి కొత్త విద్యా ప్రయాణాన్ని సక్రమంగా, ఆరోగ్యకరంగా ప్రారంభించడానికి ఒక అద్భుతమైన మార్గంగా నిలిచింద ని ప్రిన్సిపల్ తెలిపారు. ఇది వారి కొత్త విద్యా ప్రయాణాన్ని ఆరోగ్యకరమైన, శాంతియుతమైన పద్ధతిలో ప్రారంభించడానికి సహాయపడింది మరియు కళాశాల విద్యార్థుల సర్వాంగీణ వికాసం పట్ల శ్రద్ధ చూపుతుంది.

# సిఐటీయు జిల్లా 13వ మహాసభలు జయప్రదం చేయండి.






జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజా రామ్మోహన్ రాయ్.

**పోడూరు, ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**పశ్చిమగోదావరి జిల్లా మహాసభలు పెనుగొండలో సెప్టెంబరు 17, 18, 19 తేదీల్లో నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి రాజా రామ్మోహన్ రాయ్ అన్నారు పెనుగొండలో మంగళవారం జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో పోరాటాలు, ఉద్యమాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం వస్తుందని అన్నారు. పాలకవర్గాల పెట్టుబడి దారి విధానాలు కారణంగా కార్మికులు కనీస వేతనాలు కూడా సాధించుకోలేని దుస్థితి కొనసాగుతుందని అన్నారు. దేశంలో మతం, కులం పేరుతో ప్రజల్లో చీలికలు తీసుకు వస్తున్న పాలకవర్గాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కార్మికులకు ఉద్బోధించారు. ఉద్యమాలు, పోరాటాలు చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. పెనుగొండలో జరిగే జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. మహాసభ కానూరి తులసి, దుర్గ, అధ్యక్షత న జరిగింది. ఈ మహాసభలో ముందుగా కార్యదర్శి ఆవుల(శ్రీనివాస్ నివేదిక ప్రవేశ పెట్టారు. నివేదికపై చర్చలు అనంతరం నూతన కన్వినింగ్ కమిటీని మహాసభ ఎన్నుకుంది. కమిటీ కన్వీనర్ గా ఎస్ వెంకటేశ్వరరావు ఎంపికయ్యారు. ఈ మహాసభలో జిల్లా సిఐటియు అధ్యక్షులు జేఎన్వి గోపాలన్, జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు, కౌలు రైతుల జిల్లా ఉపాధ్యక్షులు కె. గోపాలన్, జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ కార్యదర్శి డి. జ్యోతి, మండల అధ్యక్షుడు నాగిశెట్టి గంగారావు అంగన్వాడి, ఆశ, రైస్ మిల్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్. మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూలు ఆయాలు సంఘాలు పాల్గొన్నారు.

# సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో దేశభక్తి గీతాలు,సాంప్రదాయ, జానపద నృత్య పోటీలు.






**పోడూరు, ఆగస్టు 12,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, పాలకొల్లు నందు మంగళవారం నాడు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో క్రీడల పోటీలు, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో దేశభక్తి గీతాలు, సాంప్రదాయ మరియు జానపద నృత్య పోటీలు నిర్వహించారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ టి కృష్ణ అధ్యక్షతన జరిగిన పోటీలలో విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేయటం జరుగుతుందని ఇన్చార్జి ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ కె భద్రాచలం, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్ ఎం రామకృష్ణ ,కల్చరల్ కమిటీ కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటస్వామి , ఫిజికల్ డైరెక్టర్ జి మహేష్, కల్చరల్ కమిటీ మెంబర్లు డాక్టర్ వి విజయలక్ష్మి ,బి ఆశాజ్యోతి ,కె స్వర్ణలత, పి దుర్గేశ్వరి , డి మన్మథరావు, పీ జోష్న శ్రీ ,డి హెప్సీబా రాణి ,ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క భారతీయ పౌరుడు జాతీయ సమగ్రత మరియు జాతీయ ఐక్యత చాటుకునే ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనాలి.






"హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, ఆగస్టు 12 ప్రజా జ్యోతి** ప్రతి ఒక్క భారతీయ పౌరుడు జాతీయ సమగ్రత మరియు జాతీయ ఐక్యత చాటుకునే ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.మంగళవారం ఉదయం అజాది కా అమృత్ మహొత్సవ్ లో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం భాగంగా రాయచోటి కలెక్టరేట్ నుండి బంగ్లా సర్కిల్ వరకు జిల్లా పర్యాటక శాఖ మరియు ప్రభుత్వ వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పచ్చ చండా ఊపి బైక్ ప్రదర్శన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూహర్ ఘర్ తిరంగా " డివిజన్, మండల కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు పాల్గొన్న విధంగా చూడాలని అన్నారు. భారతదేశస్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపడానికి గుర్తుగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, డిపిఓ రాధమ్మ, రాయచోటి తాసిల్దార్ నరసింహాకుమార్, జిల్లా పర్యాటక శాఖ నాగభూషణం, జిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

పదిమంది అరెస్ట్ 45, 600 నగదు స్వాధీనం



**బాపట్ల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న పేకాట స్థావరంపై స్థానిక పోలీసులు మెరుపు దాడి చేశారు. మంగళవారం సాయంత్రం బాపట్ల సీఐ రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పటేల్ నగర్ ప్రాంతంలో ఈ ఆపరేషన్ నిర్వహించింది. దాడిలో పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి,45,600 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర నిఘా కొనసాగిస్తున్నాం. ఎక్కడ పేకాట ఆడినా, మాకు తప్పక తెలిసిపోతుంది. చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.స్థానిక ప్రజలు ఇలాంటి కార్యకలాపాలపై పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ దాడిలో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం.




**పోడూరు, ఆగస్టు 12,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల నందు మంగళవారం కళాశాల గ్రంథాలయ విభాగం వారు జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినటువంటి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ టి కృష్ణ మాట్లాడుతూ గ్రంథ పాలకుల దినోత్సవం ఎలా ఏర్పడింది గ్రంథాలయాలను ఏవిధంగా వినియోగించు కోవాలి అని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ శ్రీ కె భద్రాచలం మాట్లాడుతూ గ్రంథాలయంలో గల వనరులనువిద్యార్థు లందరూ వినియోగించుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని తెలియజేశారు. అదేవిధంగా కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ బి.వెంకట స్వామి మాట్లాడుతూ గ్రంథాలయాల వినియోగంలో డిజిటల్ లైబ్రరీ పాత్ర , డిజిటల్ కంటెంట్ను ప్రస్తుతం వాడుతున్న విధానాన్ని గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వి.వి.సిహెచ్.రమేష్, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు కె.దశరథ్ మరియు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం అపహాస్యం

– కడప జిల్లాలో జరిగిన ఎన్నికలను ఎన్నికల కమిషన్ రద్దు చేయాలి

– మాజీ స్పీకర్ తమినేని సీతారాం డిమాండ్



**ఆముదాలవలస,ప్రజా జ్యోతి న్యూస్ :** కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో ఈ రోజు జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరించిందని మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం మండిపడ్డారు. ఎన్నికలు జరిగిన గ్రామాల్లో బాధ్యత గల ఓటరు కనీసం తమ ఓటు హక్కు వినియోగించుకోలేకుండా, గూండాగిరికి ప్రభుత్వం తెరలేపిందన్నారు .పక్క నియోజకవర్గల నుండి టీడీపీ గుండాలను దించి స్వచ్ఛందంగా ఓటు వినయోగించకుండా ప్రజాస్వామ్యన్ని అపహాస్యం చేసారన్నారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించాల్సిన పోలీస్ ఉన్నతాధికారులు ప్రేక్షక పాత్ర వహించటం దారుణం అన్నారు. కడప వైసీపీలో కీలకంగా ఉన్న వైయస్ అవినాష్ రెడ్డిని, ఈడ్చుకుని వెళ్ళటం రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా రాజ్యమేలుతున్నాయో ప్రతి ఒక్కరు గుర్తెరగాలన్నారు.స్వతంత్రం వచ్చి తన సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఇటువంటి ఎన్నికలను తాను ఎప్పుడూ చూడలేదు అన్నారు.కేంద్ర ఎన్నికల కమిషన్,ఈరోజు జరిగిన ఉప ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్, ఎన్నికల జరిగిన తీరును పునః పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే, ఈరోజు జరిగిన ఉప ఎన్నికలను రద్దుచేసి, మరో సారి ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

## అద్దేపల్లి ప్రభుత్వ కళాశాలలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమం.




**పోడూరు, ఆగస్టు 12,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**నులిపురుగుల నివారణలో భాగంగా, మంగళవారం ఏ ఎస్ ఎస్ ఎమ్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి కళాశాలయాజ మాన్యం నిర్వహించింది. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ టి.కృష్ణ మాట్లాడుతూ, "శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం మన బాధ్యత. నులిపురుగుల వల్లకలిగే ఆరోగ్యసమ స్యలను నివారించడానికి ఈ మాత్రలు చాలా అవసరంఅన్నారు. విద్యార్థులు ఈ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాల న్నారు. వైద్య ఆరోగ్య శాఖ నుండి వచ్చిన వైద్య నిపుణులు సి హెచ్. సౌభాగ్యవతి, హెడ్ నర్స్, అల్బెండజోల్ మాత్రల వాడకం, దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి అల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కో – ఆర్డినేటర్ డా. ఎం. రామకృష్ణ అస్కారిస్ లంబ్రికాయిడిస్ అనే పురుగు వల్ల సంక్రమిస్తుంద ని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డా బూసి వెంకట స్వామి, డా.వి.డి.విజయలక్ష్మి పి. జ్యోత్స్న శ్రీ, డి.హేప్సి రాణి,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలి:

ఎంపీడీఓ. బి కృష్ణ మోహన్.



**పోడూరు, ఆగస్టు 12,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళ వారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఇంజినీరింగ్ అసిస్టెంట్ లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యం పై కార్యదర్శులు శ్రద్ధ తీసుకోవాలని చెత్త కుప్పలు లేకుండా చూడాలని, ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణకు చర్యలు తీసుకోవాలని, అర్హులైన వారికి వ్యక్తి గత మరుగు దొడ్ల నిర్మాణముకు ఎంపిక చేయాలన్నారు పి – 4 లో మార్గదర్శులు గుర్తింపు , కౌశలం సర్వే త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు ఈ సమావేశంలో పరి పాలనాధికారి బాబ్జీ , డిప్యూటీ ఎంపీడీఓ బులి సూరన్న కార్యదర్శులు హనుమంత రావు, నాగ బాబు, ఫణి దీప్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com